# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

| http://www.tfasnj.org | September - October 2015 | http://www.telugujyothi.com |
|---|---|---|






**తెలుగు జ్యోతి పాఠకులకు, శ్రేయోభిలాషులకు మరియు ప్రకటన దారులకు దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు !**

**దీపావళి సంబరాలు నవంబర్ 7, శనివారం 4 PM – 10 PM ; వుడ్-బ్రిడ్జి హై స్కూల్, వుడ్-బ్రిడ్జి, న్యూజెర్సీ**

**TFAS Diwali Celebrations on November 7th, 4 PM – 10 PM**

**Venue: Woodbridge High school, Woodbridge, NJ**

# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome  Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
609-303-0571

## PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

54 Erie Ave, Rockaway, NJ 07866

# తెలుగు జ్యోతి

సంపుటి: 32 సంచిక: 5

**సెప్టెంబర్ – అక్టోబర్ 2015**

**Board of Trustees**
**April 2014 – March 2016**

**President**
***Srini Gandi***
208 Margaret Ct, South Plainfield, NJ 07080
(732) 221-8017
president@tfas.net

**Vice-President**
***Guru Alampalli***
23 Harold Ave
Edison, NJ08820
(732) 277-8870
vicepresident@tfas.net

**Secretary**
***Uma Makam***
13 Alexis Lane,
Edison, NJ 08820
(732) 983-1936
secretary@tfas.net

**Treasurer**
***Vasant Naidu Tanna***
287 Pinelli Drive
Piscataway, NJ 08854
(732) 319-8155
treasurer@tfas.net

**Annual Events**
***Sreedevi Jagarlamudi***
*(732) 470-7055*
events@tfas.net

**Youth Services**
***Bindu Madiraju***
(732) 609-1836
youth@tfas.net

**Membership Services**
***Vamsi Koppuravuri***
1 Newburgh Drive,
Edison, NJ - 08820
(732) 429-4421
membership@tfas.net

**IT Services**
***Madhu Rachakulla***
(913) 220-9172
info@tfas.net

**Community Affairs**
***Madhu Anna***
(201)674-5477
community@tfas.net

**Advisors**
***Dr. Ramakrishna Seethala***
***Dr.Suneetha Kanumuri***
**Mr. Rohinikumar Vemula**

**Founder Editor:**
**Late Kidambi Raghunath**

**Editor: Diwakar Peri**, Phone (732) 329-3464
Mail articles to: 29 Yorktown Road, Monmouth Jn. NJ 08852 or diwakar.peri@gmail.com

**Associate Editors: Anantha Sudhaker Uppala** Production Support**; Radha Kasinadhuni** - Essays & Community News; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems.
**Madhu Anna** and **Guru Alampalli** representing TFAS Board of Trustees.

**విషయసూచిక**

| | | |
|---|---|---|
| మామాట | | 3 |
| TFAS President's Message | | 4 |
| అమెరికా శ్రీవారి ఇక్కట్లు | మూర్తి భావరాజు | 7 |
| సాహిత్య భారతి - నివేదిక | డా. వైదేహి శశిధర్ | 8 |
| కొడుకు-కోడలు | ఎం. హేమలత | 9 |
| కచ దేవయానుల కథ | రాధ కాశీనాధుని | 15 |
| బహుమతులు నాడు-నేడు | భారతి భావరాజు | 20 |
| ఇంగ్లీషు లేక తెలుగు - ఏది కావాలి | డా. గవరసాన | 24 |
| రామచిలుక | ఫణి డొక్కా | 26 |
| తాబేలు | ప్రసూన రవీంద్రన్ | 26 |
| ముళ్ళు గుచ్చుకున్న గులాబీ | మనోహర బోగ | 26 |
| తెలుగు సైన్సు కథా సాహిత్యం | డా. తన్నీరు కళ్యాణ్ కుమార్ | 27 |
| భవిష్యత్తు | పంతుల నారాయణ రావు | 33 |
| అందరూ ఒకేలా వుండరు | ప్రమీల చిన్నమ్మ గారి | 36 |

కవర్ పేజీ: "**దుర్గా దేవి**"

## మా మాట

"మనస్వీ కార్యార్థీ న గణయతి దుఃఖం - న చ సుఖం". పని పూర్తి కావాలనుకునే వారు సుఖ దుఃఖాలకి అతీతంగా కార్య వ్యగ్రులవుతారు అన్నది ఆర్యోక్తి. ఇదే మనం "కచ దేవయానుల కథ" లో చూస్తాం. కచుడు రాక్షసులు పెట్టిన కష్టాలకు భయపడ లేదు, దేవయాని ప్రేమకు చలించలేదు. ఆఖరికి తనకు దక్కిన విద్య తనకు కాకుండా పోయినా బాధపడలేదు. తను వచ్చిన పనిమీదే దృష్టి పెట్టిన కచుడు ఈ కోవలోకే వస్తాడు. మనం ఆనందం గా వుండటం కుదురుతుంది గానీ పొరిగింటివాళ్ళంత ఆనందంగా వుండటం అయ్యే పనికాదు. ఎందుకంటే వాళ్ళు ఎంత ఆనందంగా వున్నారో మనకి ఎప్పటికీ తెలియదు. అమెరికాలో అను నిత్యం మనం రుచి చూసే "పొరుగింటి పుల్లకూర" కథ ఈ నెల అమెరికా శ్రీ వారి ఇక్కట్లు. ఇండియా తిరిగివచ్చినా అమెరికాలోలా ఇద్దరూ కలసి ఇంట్లో పన్లు చేసుకునే కొడుకు కోడళ్ళ ఇంటికి వచ్చిన అత్త గారి కథ "కొడుకూ - కోడలూ". ఇది కొంతమంది అత్తగార్లు ఒప్పుకోక పోయినా "నిజమేస్మీ!" అనిపించక మానదు. వివిధ సందర్భాల్లో ఇచ్చి పుచ్చుకునే బహుమతులు స్వరూప స్వభావాల్లో వచ్చిన మార్పులను స్పృశించే రచన "బహుమతులు నాడు-నేడు". మన తెలుగు రాష్ట్రాల్లో తెలుగు భాష పరిస్థితి పై డా. గవరసాన సత్యనారాయణ గారి వ్యాసం "ఇంగ్లీషు లేక తెలుగు - ఏది కావాలి". ఈ వ్యాసం చదవడమే కాదు దీన్ని గురించి ఆలోచించాలి కూడా. తెలుగు సైన్సు కథా సాహిత్యం కోసం ఉత్తర అమెరికాలో ప్రారంభించిన మొట్ట మొదటి తెలుగు భాషా పత్రిక చేసిన కృషి గురించిన వ్యాసం డా. కళ్యాణ్ కుమార్ రచన. ఈ పత్రిక ప్రారంభించిన వారిలో తెలుగు జ్యోతి చదువరులకు చిరపరిచితులయిన డా. గవరసాన సత్యనారాయణ గారు కూడా ఒకరు. మన పత్రికలో క్రమం తప్పకుండా రచనలు చేసే డా. తన్నీరు కళ్యాణ్ కుమార్ గారు చక్కని విషయాలతోకూడిన తన రచనలతో మనకు సుపరిచితులు. అందమయిన రోబోలు నడిపించే భవిష్యత్ ప్రపంచంలో తెలుగు తల రాత మారుతుందన్న ఆశ కల్పించే రచన "భవిష్యత్తు". ప్రమీల చిన్నమ్మగారి ప్రథమ రచన - అమెరికా పెళ్లి కొడుకులు – ఇండియా పెళ్లి కూతుళ్ళ కథ. ఇంకా సాహిత్య భారతి కార్యక్రమాలపై నివేదిక, ఫణి డొక్కా, ప్రసూన రవీంద్రన్, మనోహర బోగ కవితలు ఈ నెల ప్రత్యేకతలు.

తెలుగు కళా సమితి సభ్యులకు, తెలుగు జ్యోతి పాఠకులకు, ప్రకటన దార్లకు మా దసరా మరియు దీపావళి శుభా కాంక్షలు. ఈ సంచికపై మీ అభిప్రాయాల్ని తెలియజేస్తూ , మీ రచనలని కూడా మాతో పంచుకుంటారని ఆశిస్తూ

భవదీయుడు దివాకర్ పేరి

The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.



Dear Friends and TFAS Family,
తెలుగు కళా సమితి సభ్యులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, తెలుగు జ్యోతి ప్రకటన దారులకు మా శుభాకాంక్షలు.

Happy Dussera and Deepawali Shubhaakankshalu to all our TFAS members. As many of you know by now, we are celebrating our Deepawali Celebrations on November 7th at Woodbridge High School, Woodbridge. This year, we have added Cricket and Chess Competitions to our annual Deepawali competitions. We now have Cricket, Volleyball, Tennis, Chess, Dance, Music, Spelling Bee and many more during the weeks of October 2015. Please register yourself and children to participate in these competitions and to attend our event on November 7th. We are actively working on final program sheet with various artists.

This year we also have elections for next term during 2015 winter time. All active volunteers must come forward to serve our beloved 30 year old organization. Notifications for elections will be published soon. We are also working hard on long pending by-laws for your approval during our Deepawali celebrations. Please check www.tfas.net for more details.

Thank you for your continued support. Please feel free to contact me with any questions.

Srini Gandi
President TFAS (president@tfas.net)

---

సంసార రధానికి భార్యా భర్తలు రెండు చక్రాల లాటివారు ..." ప్రవచనం చెపుతున్న స్వామీజీకి అడ్డుపడ్డాడు కుటుంబరావు. " సంసారాన్ని రధంతో పోల్చకూడదు స్వామీ ! రధానికి ఇంధనం అక్కర్లేదు. లాక్కు పోవచ్చు. సంసారం అల్లా కాదే ... ధనం ... ఇంధనం కావాలి స్వామీ!" వాపోయాడు  కుటుంబ రావు .

---






Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
(908) 231-1999

515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420

203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

www.tfas.net





# దీపావళి వేడుకలు

# Deepavali Celebrations

Competitions
from Oct 3
Cricket, Volleyball ,
Tennis, Dance,
Music, Chess
Spelling Bee

**On November 7 (Saturday) From 4 PM to 10PM**

**At Woodbridge High School, Woodbridge, NJ**

**Admission**

**Members : Adults $20; Children $10**

**Non-Members : Adult $25; Children $15**

**Family of 4 (2+2) : $55 (Member), $75 (Non-Member)**

**VIP : Single $50, Couple $100**

**Sponsors: Silver $250, Gold $500, Platinum $1000**

**Delicious Dinner Included**

## Super-Duper Melody Musical Night by Super Singers



Vijaya Lakshmi



Narendra



Sameera Bharadwaj



Raghuram

## Special Guests



Dr. Raja Sekhar & Jeevitha

**For additional details and enrollment visit tfas.net or contact**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Srinivasa Gandi | 732 221 8017 | Guru Alampalli | 732 277 8870 | Uma Makam | 732 983 1936 |
| Vasant Naidu Tanna | 732 319 8155 | Sreedevi Jagarlamudi | 732 470 7055 | Bindu Madiraju | 732 609 1836 |
| Madhu Anna | 201 674 5447 | Vamsi Koppuravuri | 732 429 4421 | Madhu Rachakulla | 913 220 9172 |

# అమెరికా శ్రీవారి ఇక్కట్లు (పొరుగింటి...)

**మూర్తి భావరాజు**

"ఏమండీ 'సౌత్ ఆఫ్రికా వెళ్దామా? మన పొరిగింటివాళ్ళు వెళ్లి చాలా ఎంజాయ్ చేశారట" అని అంది ఒక రోజు ప్రొద్దున్నే మా అమెరికా ఇల్లాలు. మరొక రోజున: "మన స్నేహితులు మూర్తి గారు జపాను వెళ్లారట, జపాను తప్పకుండా చూడాల్సిన దేశంట, మనం కూడా జపాను వెళ్లి తీరాలి" అని ఉవాచ. కొన్ని వారాల తరువాత ఇల్లాలి దృష్టి స్పెయిన్ వేపు మళ్ళింది, మాకు తెలిసిన వాళ్ళు బార్సిలోనా స్థిరపడ్డారని అయ్యారని విని. ఈవిధంగా మా అమెరికా ఇల్లాలు తరచు ఏవేవో దేశాలకి వెళ్ళడం గురించి మాట్లాడడం మామూలే. తన పుట్టినరోజు సందర్భంగా జూన్ 21న ఏ గ్రీన్-లాండ్ కో వెళ్లి, అస్తమించని సూర్యుణ్ణి 24గంటలసేపు చూడాలని మరో కోరిక. దేశాలు వెళ్ళడమే కాదు, పక్కింటివాళ్ళు, బంధువులు, స్నేహితులు, టి.వి. లో మాట్లాడే అబ్బాయో, అమ్మాయో, ఎవరు ఏది చేసినా, అదే మేము కూడా చేయాలనుకుంటూ, ఊరికే ఇదై అయిపోతుంది మా ఇల్లాలు.

అమెరికా శ్రీవారు నెమ్మదిగా చెప్తారు. ఒక్కొక్కళ్ళకి ఒక్కొక్క ఆసక్తి ఉంటుంది (పోనీ రెండో, మూడో ఉంటాయి). కొంతమంది దేశాంతరాలు వెళ్తారు. ఉదాహరణకు, కొన్నేళ్ళగా డా. కె.వీ. రావు ప్రతి సంవత్సరం రెండు సార్లు విదేశ యాత్రలు వెళ్తుండేవారు మిత్రులతో. కొంతమంది ఉన్నదేశం లోనే రకరకాల ప్రదేశాలు చూస్తారు. కొందరు ప్రతి సంవత్సరం అదే బీచ్-హౌస్ లో నెలంతా గడుపుతారు కుటుంబంతో.

కొంతమంది ప్రతి నెలా ఒకటో రెండో బ్రాడ్వే నాటకాలు చూస్తారు. కొంతమంది వచ్చిన కొత్త సినిమాలన్నింటికీ వెళ్తారు వారానికోసారి. కొందరు తరచు బయటభోజనం చేస్తారు, లేక బయట నుంచి పిజ్జాలాంటి తిండి తెప్పించుకుంటారు. మరికొందరు రోజు ఇంట్లోనే కూర్చుని, ఇల్లాలి వంటే తింటూ బోలెడు టి.వి. చూస్తారు.

"అందరూ చేసేవన్నీ మనం చేయాలనుకుంటే కాలం సరిపోదు" అని చెప్పడానికి ప్రయత్నం చేస్తుంటారు అమెరికా శ్రీవారు. "అంతేకాదు, ఈమధ్య మనకి 'సంఘసేవ' లాంటి కార్యక్రమాలు – తెలుగు కళా సమితి, బ్రిడ్జి వాటర్ టెంపుల్, ఐట్రిపుల్ఇ – ఇలాంటి కార్యక్రమాలతో కాలం బిజీగా గడిచి పోతోంది. ఇక పుట్టిన రోజులు, పెళ్ళిళ్ళు, సిల్వర్–గోల్డెన్ జుబిలీలు, ఏమి లేకపోతె ఉత్త పార్టీలతో అసలు తీరిక దొరకటం లేదు".

పిల్లల చిన్నతనంలో మన కుటుంబ సభ్యులని చూడడానికి తరచు ఇండియా వెళ్ళడం జరిగేది, సెలవంతా ఉపయోగించి, బోలెడు ఖర్చుతో. అదృష్ట వశాత్తూ, ఒక ఇండియా ట్రిప్ లో దారిలో ఆగి, లండన్, రోమ్, వేనీస్, పారిస్ చూడడం జరిగింది పిల్లలతో. పిల్లల చిన్నతనంలో న్యూయార్క్ నుంచి కాలిఫోర్నియా, కెనడా లోనూ బోలెడు ప్రదేశాలు, కొంచెం మెక్సికో కూడా చూడడం జరిగింది.

ఈమధ్య ఇండియా వెళ్ళడం తగ్గింది. మా కిద్దరికి పెద్దవాళ్ళు ఇక లేరు. తమ్ముళ్ళు, చెల్లెళ్ళు తరచు అమెరికా వస్తున్నారు, వాళ్ళ పిల్లలను చూడడానికి, మనుమలను చూసుకోడానికి. మా పిల్లలు కాలేజీకి వెళ్ళగానే మాకు వచ్చిన స్వేచ్ఛతో కొన్ని ప్రదేశాలు తిరిగాం. హవాయి, అలస్కాలతో మొదలుపెట్టి బాలి, సింగపూర్, మలేషియా, బాంకాక్ ఒకమాటు, ఆస్ట్రేలియా మరోమాటు, ఈక్వెడార్, పెరూ ఒక ట్రిప్-లో, రష్యా, చైనా వేరువేరుగా చూడడం జరిగింది. మేము చూసిన దేశాల, ప్రదేశాల లిస్టు చాలా పెద్దదని అమెరికా ఇల్లాలు మర్చిపోతుంది. చూడనివి, ఇతరులు చూసినవి మాత్రమే గుర్తు పెట్టుకుంటుంది.

అసలు వయసు వస్తున్నకొద్దీ చూసిన దేశాలు, ఆదేశాలలో చూసిన ప్రదేశాలు గుర్తుండడం లేదు. అప్పుడు తీసిన ఫోటోలు, విడియోలు మేమే చూడడం లేదు. పిల్లలు అసలే చూడరు. కొన్న సావనీర్స్ అన్నీ ఎక్కడో పడివున్నాయి.

అయినాసరే, కొత్త ప్రదేశాలకి వెళ్ళాలంటుంది అమెరికా ఇల్లాలు. మతిమరపు ఎక్కువైతే సినిమాకి వెళ్లి అయ్యో, ఇది చూసిన సినిమాయే అనుకున్నట్టు, ఎప్పుడో ఏదో ప్రదేశానికి వెళ్లి, అయ్యో ఇక్కడికి కొన్నేళ్ళక్రితం వచ్చినట్టుందే అనుకోడం జరగవచ్చు. నిజానికి మతిమరపు మంచిదే. మా అమెరికా ఇల్లాలు తరచు ఒక కొత్త ప్రపోజల్ చేసినా ఒక వారంలో అది మర్చిపోవడం జరుగుతుంది. శ్రీవారి ఇక్కట్లు ఇక ఆరోజుకి తీరుతాయి!



## సాహిత్యభారతి, న్యూజెర్సీ

### (మన పాట–మన మాట -మన పద్యం )

ప్రతిసంవత్సరం వసంతంలో మొదలుకొని శిశిరారంభం వరకు దాదాపు రెండునెలలకొకసారి సాహిత్యభారతి, న్యూజెర్సీ ఆధ్వర్యంలో జరిగే సాహితీ సదస్సులలో భాగంగా సెప్టెంబర్ పంతొమ్మిదిన సౌత్ ప్లెయిన్ ఫీల్డ్ లో చక్కటి సాహితీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులు ప్రముఖ కధకులు, రచయితా,కవి శ్రీ దాసరి అమరేంద్ర గారు, ప్రముఖ నటులు, గాయకులు, పద్య కవి శ్రీ అక్కిరాజు సుందర రామకృష్ణ గారు.

అనేకమంది సహృదయులైన సాహితీ మిత్రులు హాజరైన ఈ సభ మధ్యాహ్నం మూడున్నర తర్వాత శ్రీ బండారు రాజారావు గారి ప్రార్ధనా గీతంతో ఆహ్లాదంగా ప్రారంభమయింది. శ్రీమతి కాశీ నాధుని రాధ గారి స్వాగత వచనాల అనంతరం శ్రీ ఊటుకూరి కుమార్ గారు తన మిత్రులు,సహాధ్యాయి అయిన శ్రీ దాసరి అమ రేంద్ర గారి గురించి సాదరంగా పలికిన పరిచయ వాక్యాల తర్వాత శ్రీ అమరేంద్ర గారు తన సాహితీ యాత్ర గురించి ప్రసంగించారు. తన సాహిత్యాభిరుచి గురించి,సాహిత్య వ్యాసంగం గురించి, ఉద్యోగరీత్యా ఢిల్లీ లో ఉన్నప్పుడు తానూ కలిసిన అనేక సాహితీ పరులతో తన అనుభావాల గురించి, వారి ప్రసంగంకొన సాగింది. ఎన్నో కధలు,వ్యాసాలూ,కవితలు వ్రాసినా ట్రావేలోగ్ లు వ్రాయడం తనకి ఇష్టమని, తన రచనలు చుట్టూ ఉన్న పరిసరాల నుంచీ, జీవితాలలోంచీ వస్తాయని ఎంతో సరళంగా, ఆద్యంతమూ ఆసక్తి కరంగా వారి ఉపన్యాసం సాగింది .

అనంతరం డా. వైదేహీ శశిధర్ తర్వాత వక్త అయిన అక్కిరాజు గారిని క్లుప్తంగా పరిచయం చేసారు. సహజంగా నటులు గాయకులైన శర్మగారు ఎన్నో తెలుగు పద్యాలను గంభీర స్వరం లో రాగయుక్తం గా పాడి వాటిలో విశేషాలను వివరించారు. పాండవోద్యోగంలోని రాజకీయ దురంధరుడైన శ్రీకృష్ణుని పద్యాలు, పారిజాతాపహరణంలోని సత్యభామానురక్తుడైన శ్రీకృష్ణుని పద్యాలు సోదాహరణంగా చదవటమేకాక , అక్కిరాజుగారు, హరిశ్చంద్ర పద్యాలు మొదలు జాషువా పాపాయి పద్యాల వరకూ, చింతామణి మొదలుకుని కరుణశ్రీ పద్యాల వరకు భావ స్ఫోరకం గా పాడి అందర్నీ అలరించారు .

తదుపరి వక్తలతో సభ్యుల పిచ్చాపాటీ తరువాత రాధ గారి వందన సమర్పణ తో ఆనాటి సభ ముగిసింది.

నివేదిక సమర్పణ : డా. వైదేహి శశిధర్

---

మరణ శిక్ష పడ్డ నేరస్తుడు తన లాయర్ మీద గట్టిగా అరిచాడు “ నీ అంత చెత్త లాయర్ ఎక్కడా వుండడు. నేనుత్త చవటని. నిన్ను నా లాయర్ గా పెట్టుకున్నాను చూడు. నన్ను చెప్పుతో కొట్టుకోవాలి”. “ఎందుకని అడిగాడు లాయర్. “నువ్వు సరయిన టైములో అబ్జక్షన్ చెప్పకుండా, మిగతా సమయాల్లో చెప్పావు. చాలా సార్లు జడ్జితో చెప్పావు. కొన్నిసార్లు అవతలి లాయర్ కి చెప్పావు. సాక్షులు మాట్లాడినప్పుడు కూడా “ఐ అబ్జెక్ట్” అన్నావు. జడ్జిమెంట్ టైం లో మాత్రం నోరు మూసుకున్నావు. అప్పుడు అబ్జక్షన్ చెప్పాలని తెలియని నువ్వేం లాయర్? “ ఏం మాట్లాడాలో తెలీక లాయర్ నోరు వెళ్ళబెట్టాడు.

**కొడుకు-కోడలు**

ఎమ్. హేమలత

"అలా చూస్తూ నిల్చుంటారేంటండీ? అబ్బాయి ఆ బుక్ స్టాల్ దగ్గర కదా మనకోసం వెయిట్ చేస్తానన్నాడు! వెళ్ళి పిల్చుకు రండి" కామాక్షి మాటకు సుబ్బారావు సమాధానం చెప్పేలోగా "అత్తయ్యా! మామయ్యా" అంటూ పరుగున వచ్చింది వినీత.

"ఇవేగా మీ సూట్ కేసులు! మామయ్యా మీరాగండి, మీరు లిఫ్ట్ చేయకండి. గోపాల్! ఇలారా ఈ లగేజీ కాస్త కిందికి దింపి పోర్టర్ ని కేకేయ్" అంటూ హడావుడి పడుతున్న కోడలికేసి ఆప్యాయంగా చూస్తూ...

"ఏంటమ్మా నువ్వొచ్చావ్? రమణ రాలేదా?" అన్నాడు సుబ్బారావు. "రమణకి ఆఫీసులో అర్జంటు పని పడిందండి. అత్తయ్యా! మీరు నెమ్మదిగా దిగండి. తొందరేం లేదు" కామాక్షి ట్రెయిన్ దిగడానికి సాయం చేస్తూ అంది వినీత.

కొడుకు బదులు కోడలు స్టేషన్ కు రావడం కామాక్షి కెందుకో కొరుకుడు పడలేదు. కొంత అప్రసన్నంగానే ముఖం పెట్టి వినీత అందించిన చేతిని ఊతంగా అందుకుని ట్రెయిన్ దిగింది కామాక్షి. పోర్టర్ తెచ్చిన సామాను అటెండర్ గోపాల్ కారులో సర్దాక, "నువ్వు ఆఫీసుకు వెళ్ళు గోపాల్. నేను అయ్యగారికి ఫోన్ చేస్తాను" అంది వినీత. కారు ముందు సీట్లో మామగారు కూర్చున్నాక, "అత్తయ్యా! మీరు రిలాక్స్ డ్ గా వెనుక కూర్చోండి" అంటూ కారు స్టార్ట్ చేసింది. "స్వాతికి డెలివరీ అయి పాపాయి పుట్టిన సంగతి తెలిసినప్పటి నుండి రమణ అంటూనే వున్నాడు, ఓ మారు కాకినాడ వెళ్దామని. ఏదీ! మాకు టైం దొరకడమే కష్టమైపోతోంది. రమణ ప్రాజెక్ట్ పూర్తయితే నా వర్క్ ఉండిపోతుంది" ట్రాఫిక్ లో ఒడుపుగా కారు డ్రైవ్ చేస్తూ కబుర్లు చెప్తున్న కోడలి నేర్పుకి సుబ్బారావు సంతోషించాడు. కామాక్షి మాత్రం ముఖం గంటు పెట్టుకుని కూర్చుంది. అధునాతనంగా కట్టబడిన ఆ భవన సముదా యాల పేరు "ఆన్ లైన్ అపార్ట్ మెంట్స్". రమణ వినీతల ఇల్లు కూడా అందులోనిదే. కారు చప్పుడికి గేటు తెరిచిన గుర్ఖా వినీతకి సెల్యూట్ కొట్టాడు. పరుగున వచ్చిన పనివాడు రాము కారు తలుపులు తెరిచాడు. "రండి అత్తయ్యా! మేము స్టేట్స్ నుండి ఈ వూరొచ్చి సంవత్సరమయినా మీరు ఈ ఇంటికి రావడం ఇదే మొదటిసారి. తీరా మీరొచ్చే టైమ్ కి ఆయన ఇంట్లో లేరు. ఏం చెయ్యాలి మామయ్యా! మా ప్రొఫెషన్స్ అలాంటివి. ఏ టైమ్ లో ఏ అర్జంట్ పని వచ్చి పడుతుందో మాకే తెలీదు. "అత్తయ్యా! మీరు స్నానం చేస్తారేమో కదా. మీ సామాన్లు ఆ బెడ్ రూములో ఉంచాడు రాము. మామయ్యా! మీరు టిఫిన్ చేసేటట్లయితే రండి వడ్డించేస్తాను." గబగబా మాట్లాడుతూ అటూ ఇటూ బిజీగా తిరుగుతున్న వినీత కేసి చూసాడు సుబ్బారావు. "ఫర్లేదమ్మా! నాకేం తొందరలేదు. నీకు ఆఫీసుకు టైము అవుతుం దేమో కదా" అంటూ డైనింగ్ టేబుల్ కేసి నడిచాడు సుబ్బారావు. అత్తయ్య, మామయ్యల బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమం పూర్తయ్యాక చకచకా రడీ అయింది వనీత ఆఫీసుకు వెళ్ళటానికి.

"అత్తయ్యా,మామయ్యా! లంచ్ హాట్ పాక్స్ లో టేబుల్ మీదుంది. మీ లంచ్ టైమ్ కు భోంచేసి రెస్ట్ తీసుకోండి. దీప, లయ మూడున్నర ప్రాంతంలో వస్తారు. వాళ్లకని సాండ్-విచెస్ చేసాను. ఫ్రూట్-జ్యూస ఫ్రిజ్ లో వుంది. నేను సాయంత్రం తొందరగా రావడానికి ట్రై చేస్తాను. వస్తాను." అంటూ బయటవున్న కారుకేసి నడిచింది వినీత.

అంతవరకూ వుగ్గపట్టుకున్న కామాక్షి, " సాయత్రం తొం దర గా రావడానికి ట్రై చేస్తుందట. ఎంత దయ మనమీద. సరే లే ఈ పిల్లే కాస్త నయం. ఆ మాత్రం తీరిక చేసుకుని స్టేషన్ కొచ్చిం ది. కోడలుకున్నంత అక్కర కొడుక్కి లేకపోయింది. అరె! అమ్మా నాన్నలను చూసి ఆరు నెలలయిందే అన్న ఆలోచన కూడా లేదా వాడికి? ఇదేం ఇల్లండి బాబూ! ఇంటినిండా ఫర్నిచర్. గోడలనిండా పెయింటింగులు..ఆర్ట్ గ్యాలరీ లాగా"

వాగ్ధాటి సాగిపోయేది సుబ్బారావు అడ్డుకట్ట వెయ్యకపోతే. "చూడు కామూ! మనం ఇక్కడకి చుట్టపుచూపుగా వచ్చిన వాళ్ళము, ఇక్కడే ఉండిపోదామని రాలేదు. అయినా నాలుగు రోజులు ఉండి పోయేవాళ్ళం. ఎందుకొచ్చిన గొడవలు చెప్పు. అనవసరపు ప్రసంగాలు చేయక నువ్వూరుకో" విసుగ్గా అన్నాడు సుబ్బారావు.

***Roopa Nampally - Coldwell Banker Broker Sales Associate***

**50 Princeton Hightstown Road**
**Princeton Junction 732-397-9185 (Cell)**
**Website: www.roopanampally.net**
**E-Mail: nroopa@comcast.net**

**Member of (Radha Cheerath Team).**



Buying or selling a home is one of the most important decisions you make in your life. Equally important is the right Real Estate Agent for that job.

You need a Real estate agent, like me, who has gone through formal training on an on-going basis and who will guide you through the many steps and decisions you make in the process of buying or selling a home.

Commitment to my job, superior negotiating skills, knowledge, easy accessibility, honesty, and hard work are very important to this job and those are my foremost qualities.

I will do my best to make your real estate experience as easy and as stress-free as possible.

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**Office Hours:**

Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

"ఔన్లేండి. నేనేం మాట్లాడినా మీకు అలాగే వుంటుంది. నేనేమయినా మీ కోడలులాగా పెద్ద పెద్ద చదువులు చదివి ఉద్యోగాలు చేస్తూ వూళ్ళేలడం లేదుగా" మెత్తటి పరుషు మీంచి దిగి సోఫాలో కూర్చుండి పోయింది కామాక్షి. ఆవిడ మాటల్ని పట్టించుకోకుండా పేపరందుకున్నాడు సుబ్బారావు.

***

"ఏవండీ! మిమ్మల్నే...లేవండి అబ్బాయొచ్చినట్టున్నాడు" భర్తని గట్టిగా కుదిపింది కామాక్షి. మంచి నిద్రలో వున్నాడేమో "అబ్బ! ఏంటా కేకలు కామూ! బాగా నిద్ర పట్టేసింది" కళ్ళు విప్పుతూ అన్నాడు సుబ్బారావు.

"అంతే! మీకేం..మీరలాగే నిద్రపోతారు. అబ్బాయికోసం వెయిట్ చేస్తూ నేనిలా కూర్చున్నాను. ఆవిడగారేమో అప్పుడే పక్క ఎక్కేసింది. పిల్లలు సరే, పెందరాళే లేవాలి అని తొందరగా పడుకున్నారు" కామాక్షి మాటలింకా పూర్తి కాకుండానే "అమ్మా ... నాన్నా!" అంటూ రమణ గదిలోకి వచ్చాడు.

"బాబూ రమణా!బాగున్నావా నాయనా!" అన్నాడు సుబ్బారావు ప్రేమగా. "అదేంట్రా రమణా! ఇంత అపరాత్రా నువ్వు ఇల్లు చేరేది" గోముగా కోప్పడింది కామాక్షి.

"అమ్మా! నువ్వలా అంటావనే అనుకున్నాను. ఏం చేయను చెప్పు. ఒక్కోమారు పనులలా అర్జెంటుగా వచ్చి పడుతుంటాయి. ఎన్నాళ్ళకి చూసానమ్మా మిమ్మల్ని? స్టేట్స్ నుంచి వచ్చిన కొత్తల్లో మనూరొచ్చినప్పుడు మిమ్మల్ని చూడ్డమే. తరువాత మీరు స్వాతి డెలివరీ అని కాకినాడ వెళ్లారు. అన్నట్లు చెల్లీ, పాపా బాగున్నారు కదా. ఇంతకీ పాపకేం పేరు పెట్టారు?"

"ఆ ....పాపకి సఖి అని పేరు పెట్టారు. మీ నాన్నగారి పేరులోని మొదటిఅక్షరం, నా పేరులోని మొదటిఅక్షరం కలిసేలా".

"పేరు చాలా బాగుందమ్మా" నవ్వుతూ అన్నాడు రమణ. "అవన్నీ తరువాత మాట్లాడుకోవచ్చు. నువ్వెళ్ళి భోంచేయ్. బాగా లేటయింది" అంది కామాక్షమ్మ

"అలాగే ....అలాగే. మీరు పడుకోండి" అంటూ రమణ తన బెడ్ రూమ్ లోకి వెళ్ళిపోయాడు.

కాస్సేపు ఓపిక పట్టిన కామాక్షి డైనింగ్ టేబుల్ దగ్గర అవుతున్న చప్పుళ్ళకి ఆగలేక పడకమీద నుంచి లేచి భోజనాల గదిలోకి నడిచింది. అప్పటికే మైక్రో ఓవెన్ లో వేడి చేసిన చపాతీలు, కూరాపెట్టుకుని తింటున్నాడు రమణ. అటూ ఇటూ చూసిన కామాక్షికి కోడలు అక్కడ లేకపోడం విడ్డూరంఅన్పించింది.

"అదేంటి రమణా! వినీత ఏదీ?"

"వినీత ఎందుకమ్మా తనతో ఏమైనా పని వుందా? రాత్రి పొద్దుపోయేవరకూ కంప్యూటర్ మీద వర్క్ చేసినట్టుంది. భోజనం చేసి పడుకుంది" అంటూ ఫ్రిజ్ లోంచి మజ్జిగ బాటిల్ అందుకున్నాడు రమణ. "ఆ... ఏం లేదులే" అంటూ వెనుదిరిగింది కామాక్షి.

***

ప్రొద్దుటే స్నానం పూర్తిచేసుకుని బయటికి వచ్చింది కామాక్షి. అప్పటికే ఇల్లంతా హడావిడిగా వుంది. దీప, లయ యూనిఫామ్ లు వేసుకుని సాక్స్-తో వాళ్ళ గదిలోంచి బయటికి వచ్చారు. కామాక్షిని చూడగానే- "గుడ్ మార్నింగ్ నానమ్మా" అన్నారు కవలిద్దరూ కోరస్ గా.

"అరె...అప్పుడే తయారయిపోయారే. ఇంకా ఏడయినా కాలేదు. ఉండండి నేను పూజ గదిలో దీపం పెట్టివస్తాను" అంటూ పూజ గదిలోకి వెళ్ళింది.

పూజ పూర్తయి బయటకొచ్చిన కామాక్షి, "డాడీ! నా జడలు" అంటూ మారాం చేస్తున్న లయ దగ్గరకొచ్చి- "అదేంటమ్మా మీ నాన్నను అడుగుతున్నావు జడ వేయమని, మీ అమ్మేది?" అంది.

"మమ్మీ వాళ్ళ ఎండీ ఫోన్ చేస్తే ఆరింటికే ఆఫీసుకు వెళ్ళిపోయింది నానమ్మా. డాడీ! నా జడలు" రమణ వెంట పడింది లయ.

"లయా! నేను వేస్తాను రామ్మా" అంటున్న కామాక్షిని వారిస్తూ" అమ్మా, నువ్వూ నాన్నా టిఫిన్ కానివ్వండి, లయకి జడలు నేను వేస్తాను. దీపకి ఎలాగూ షార్ట్ కట్, దానికి జడలు అవసరం లేదు. ఐడెంటికల్ ట్విన్స్ కదమ్మా. కాస్త డిఫెరెంటుగా కన్పించాలని ఒకరికి కట్ చేయించాము. లేకుంటే బాబోయ్... నాలుగు జడలు వేసే పని పడేది నాకు" అన్నాడు రమణ, హాస్యాన్ని జోడిస్తూ. విస్మయంగా కొడుక్కేసి చూసింది కామాక్షి.

"మై గాడ్! దోసె మాడిపోతోంది" అంటూ వంటిట్లోకి పరుగుపెట్టిన రమణకేసి కొంత జాలిగా, మరింత బాధగా చూసింది

కామాక్షి. సుబ్బారావు వచ్చి భార్య వీపుమీద చేయివేసి డైనింగ్ టేబుల్ దగ్గరకు నడవమని సైగ చేసాడు. దీపా, లయా ఇద్దరూ తయారై పుస్తకాలూ, టిఫిన్ బాక్సులు బ్యాగుల్లో సర్దుకుని "డాడీ! మేము రెడీ" అంటూ రమణ దగ్గరకొచ్చారు. పిల్లల్ని అటు స్కూల్లో డ్రాప్ చేసి తను ఆఫీసుకు వెళ్లేందుకు బయటకి వచ్చాడు రమణ.

"ఇదేంటండీ! వీడి వురుకులేంటి? పరుగులేంటి? వంట చేయడమేమిటి? నాకయితే అర్థం కావడంలేదు. మనం లేచేసరికి కుక్కర్ దింపేసాడు. టిఫిన్ రెడీ చేసాడు. అదేంట్రా అంటే, "మాకిది అలవాటే అమ్మా, వినీతకి పొద్దుటే ఆఫీసు పని పడింది." అన్నాడు తాపీగా. పోనీ ఏ వంట మనిషినో పెట్టుకోవచ్చు కదా అని నేనంటే “మా టైమింగ్స్ కి సరిపడదమ్మా , వాళ్ళని కనిపెట్టుకుని ఎవరుంటారు?” అని నాకే ఎదురు ప్రశ్న వేసాడు. ఖర్మ... ఖర్మ ... మన పెళ్ళయి ఇన్నేళ్ళయింది . మిమ్మల్ని ఏనాడయినా వంటింటి ఛాయలకు రానిచ్చానా? అలాంటి కుటుంబంలో పుట్టిన వీడు ఈ ఆడంగి పనులు చేస్తుంటే నాకు....చెప్పొద్దూ కంపరం పుట్టుకొస్తోంది.పైగా ప్రతిదానికీ మాకు అమెరికాలో ఇది అలవాటేలేమ్మా అని అంటాడు."

"కామాక్షీ ఆపుతావా నీ సోద. అయినా ఇది మగపని, ఇది ఆడపని అని పనులకు లింగ భేదం చూపించే రోజులు కావివి. పని జరగడం ముఖ్యం. ఎవరే పని చేయాలన్నది కాదు. అయినా ఉద్యోగం పురుష లక్షణం కదా, మరి నీ కోడలు పిల్ల మగాడిలా ఉద్యోగం చేయడం లేదా? అది నీకు సబబుగా అన్పించి, ఇది విడ్డూరంగా అన్పిస్తున్నదా?"

"సరేలెండి. చెప్పక చెప్పక మీతోనే చెప్పుకోవాలి. నా ప్రారబ్ధం కాకుంటే ఇవన్నీచూస్తూ భరించమని నాకు రాసి పెట్టి వుంది. అదే నా బాధ" విషణ్ణ వదనంతో గదిలోకి వెళ్తున్న భార్య కేసి చూసి ఒక నిట్టూర్పు విడిచాడు సుబ్బారావు.

***

అర్థరాత్రి ఏ ఒంటిగంటో, రెండో తెలీదు. మూలుగు విని పించి మెలు కువ వచ్చింది సుబ్బారావుకి. పక్కనే పడుకున్న కామాక్షి మెలికలు తిరిగిపోతోంది. ఆమె వళ్ళంతా చెమటతో తడిసిపోయింది. "కామూ! ఏమయింది?" అంటూ భార్య వీపు



మీద చెయ్యి వేసాడు సుబ్బారావు.

"నొప్పి...నొప్పి" అంటూ ఛాతీ చూపించింది కామాక్షి. సుబ్బారావుకి అర్ధమయింది ఇదేదో హార్ట్ అటాక్ కావచ్చని. గబగబా పక్కగది వేపు పరుగెత్తాడు సుబ్బారావు. "రమణా ... రమణా" గది తలుపులు తట్టాడు.

"ఏంటి మామయ్యా?" ఆత్రంగా బయటకొచ్చింది వినీత.

"అమ్మా! కాస్త రమణని లేపుతావా! మీ అత్తయ్య గుండె నొప్పితో బాధ పడుతోంది. ఆమెకు హార్ట్ అటాక్ ఏమోనని నాకు భయంగా వుంది."

"అలాగా!" అంటూ కామాక్షి దగ్గరకు పరుగెత్తింది వినీత.

"రమణా" అంటున్న మామయ్యతో -"రమణ లేరండి. ఫారిన్ డెలిగేట్స్ ని రిసీవ్ చేసుకుందుకు ఏర్-పోర్ట్ కి వెళ్లారు." అంటూ అంబులెన్స్ కి ఫోన్ చేసి, అడ్రస్ చెప్పి అత్తయ్య పక్క మీద కూర్చుంది వినీత. "అత్తయ్యా! మీకేంకాదు. మీరు వర్రీ అవకండి. ఇంకాసేపట్లో అంబులెన్స్ వచ్చేస్తుంది. మామయ్యా! మీరు అత్త య్య దగ్గర కూర్చోండి. నేనిప్పుడే వస్తాను."

ఐదు నిముషాల్లో డ్రెస్ మార్చుకుని వినీత రావడం, బయట అంబులెన్స్ తన రాకను ప్రకటిస్తూ వచ్చి ఆగడం, నిముషాల మీద కామాక్షిని వినీత సహాయంతో సుబ్బారావు అంబులెన్స్ లోకి ఎక్కించడం, ముగ్గురూ ఓ పదిహేను నిముషాల్లో ఇంటికి దగ్గరగా వున్న కార్పోరేట్ హాస్పిటల్ చేరడం, ఒకదాని తరువాత మరొకటి జరిగిపోయాయి. అటాక్ వచ్చిన అరగంటలో ప్రముఖ కార్డియాలజిస్టుల పర్యవేక్షణలోకి వెళ్ళిపోయిన కామాక్షమ్మ ప్రమాదం నుండి బయటపడటంతో సుబ్బారావు, వినీతలు ఊపిరి పీల్చుకున్నారు.

***

"అమ్మా!" అన్న పిలుపుకి కళ్ళు తెరిచి చూసింది కామాక్షి. బెడ్ పక్కనే కుర్చుని తన చేతిని పట్టుకున్న రమణకేసి చూసి నవ్వింది. నీరసంగా వున్నా తెలివిగానే చూస్తున్న తల్లిని చూస్తూ- "అమ్మా! ఇప్పుడెలా వుంది? వినీత సెల్ చేసి చెప్పగానే వెంటనే రావాలనిపించింది. అర్ధరాత్రి అమెరికానుండి వచ్చిన డెలిగేట్స్ ని హోటల్లో దింపి ఇలా పరుగెత్తుకువచ్చాను" అన్నాడు రమణ అర్ద్రంగా కళ్ళనీరు నింపుకుంటూ.

"అరె! అదేంట్రా రమణా! చిన్నపిల్లాడిలా, నాకేమయిందిప్పుడూ! మనిషన్నాక ఏదో సుస్తి చేయకుండా ఉంటుందా?"

"అహ! ఆ టైములో నేను నీవద్ద లేకపోవడం....."

"అదా నీ బాధ. వినీత వుందిగా రమణా. నిముషాలమీద నన్నిక్కడికి తీసుకువచ్చింది."

"సారీ సార్ . ఇక మీరు బయటికి వెళ్ళాలి. పేషెంటుకు రెస్టు కావాలి" అంది డ్యూటీలో వున్న డాక్టర్. అది ఐసియు అన్న విషయం అప్పటికి గ్రహించిన రమణ, "ఐ యామ్ సారీ!" అంటూ మరొక్కమారు కామాక్షి చేతిని స్పృశించి బయటికి నడిచాడు.

***

కామాక్షికి పూర్తిగా స్వస్థత చిక్కేవరకూ రమణ, వినీత వంతుల వారిగా లీవు పెట్టి ఆవిడను గమనించుకోవడం, సుబ్బారావుకే కాక కామాక్షికి కూడా అనందం కలిగించింది. మూడు నెలలు గడిచిపోయాయి. అల్లుడు తరుణ్ కి మళ్లీ బాంబేలో ఆన్ షోర్ వర్క్ పడిందని, కూతురు స్వాతి ఫోన్ లో చెప్పడంతో సుబ్బారావు, కామాక్షి కాకినాడకి ప్రయాణం కట్టారు.

"అమ్మా! ఇంకా కొద్దిరోజులు మీరిక్కడుంటే బాగుండేది కదా" అంటున్న రమణతో-

"స్వాతి ప్రాబ్లెమ్ నీకు తెలుసుగా రమణా! తానొక్కతే పిల్లలిద్దరితోఉండటం కష్టం. అందులో చంటిది మరీ చిన్నపిల్ల కదా. మళ్లీ వస్తాములే త్వరలో" అన్నాడు సుబ్బారావు.

"అమ్మా! సాయత్రం ట్రైన్ టైంకి స్టేషన్ కి రావడానికి ప్రయత్నిస్తాను" అన్నాడు రమణ.

"వినీత మధ్యాన్నం సెలవు పెట్టి వస్తానందిగా. పనులు మానుకుని నువ్వు రావడమెందుకు? నేను అనారోగ్యంతో ఆసుపత్రిలో వున్నప్పుడు చాలానే సెలవలు పెట్టావు కదా" ఆప్యాయంగా కొడుకుకేసి చూస్తూ మాట్లాడుతున్న భార్య వంక చూసి గుంభనంగా నవ్వుకున్నాడు సుబ్బారావు.

తెలుగు జ్యోతి ప్రకటనదారులను ప్రోత్సహించండి! ఆర్థిక పరిపుష్టి కి సహకరించండి !!

WE COULDN'T BE MORE EXCITED ABOUT THIS MESSAGE

# Yes, WE ARE GROWING

# Yes, WE ARE HIRING

Even in this economy

To Find Out How You Can Bring Your Career to LIFE Contact me Today



**Thevan Theivakumar**, CLF®

Sr. PARTNER, New Jersey Sales Office

**(732) 744-3763**

ntheivakuma@ft.newyorklife.com

**www.ThevanTheivakumar.com**

EOE.M/F/D/V

WE STAND STRONG

JOIN OUR TEAM

NEW YORK LIFE

The Company You Keep®

New York Life Insurance Company 399 Thornall Street, 7th Floor Edison, NJ 08837

## కచ దేవయానుల కథ

శ్రీమతి కాశీనాధుని రాధ , డోవర్ , న్యూజెర్సీ

మహాభారతంలో ఆదిపర్వంలోను, అరణ్యపర్వంలోను కథలు కోకొల్లలు. ఆంధ్రమహాభారతంలో ఈ రెండు పర్వాలని నన్నయ గారు వ్రాయడం నిజంగా తెలుగు వాళ్ళ అదృష్టం. ఎందుకంటే నన్నయగారు చెప్పినట్టు కథని చెప్పటం మరెవ్వరి వల్లా కాదు. ఇప్పుడు చిన్నప్పుడు మనలో కొంతమంది చదువుకున్న ...

"కచుడు-దేవయాని" అన్న కథని నెమరు వేసుకుందాం. ఆదిపర్వంలో ఉన్న ఈ కథ చెప్పుకోవడంతో బాటు మన తరగతి పుస్తకాలలో పువ్వుగుర్తు పెట్టి "ఇవి విద్యార్థులు కంఠస్థము చెయ్యవలెను" అన్న పద్యాలను కూడా గుర్తు చేసుకుందాం. ఇంక ఆలశ్యం పదండి ముందుకు ...

భారతం గొలుసుకథ అన్న సంగతి మనకందరికీ తెలుసు కదా. ఆదిపర్వంలో మొదటి రెండు ఆశ్వాసాలలో జనమేజయుడు సర్పయాగాన్ని ఆపెయ్యడం వరకు ఉన్న కథ(ల)ను సూతుడు శౌనకాది మునులకు చెబుతాడు. తృతీయాశ్వాసం మొదలు "వైశంపాయనుడు జనమేజేయుడికి చెబుతున్న కథ ఇది" అంటాడు సూతుడు. ఇంతకీ ఈ కథకి సందర్భం ఏమిటంటే ... జనమేజయుడు తన ముత్తాతలైన పాండవుల వంశచరిత్రను తెలుసుకోవాలన్న కుతూహలాన్ని వ్యక్తం చేస్తాడు. అప్పుడు వైశంపాయనుడు జనమేజేయుడికి చెప్పిన కథ ఇది.

పూర్వం వైవస్వతుడు అనే మనువు ఉండే వాడు. అతని వంశంలో జన్మించిన యయాతి అనే రాజుకి, రాక్షసరాజు కూతురైన శర్మిష్ఠకు పుట్టిన 'పూరుడు' కౌరవ పాండవులకి పూర్వీకుడు. అందుకని ఈ పూరుడి పుట్టు పూర్వోత్తరాలు చెప్పడం జరుగుతుంది. ఈ కథలో కథానాయిక దేవయాని, కథానాయకుడు కచుడు. నిజం చెప్పాలంటే ఈవిడ అక్షరాలా కథానాయికే. చాలా కథలు నడిపింది. ప్రస్తుతానికి ఆవిడకు కచుడికి మధ్య జరిగిన వృత్తాంతం మాత్రం చెప్పుకుందాం.

ఒకప్పుడు వృషపర్వుడు అనే రాక్షసరాజు ఉండేవాడు. అతనికి శుక్రాచార్యుడు గురువు. ఈ గురువుగారి కూతురే మన కథానాయిక 'దేవయాని". గొప్ప అందగత్తె, తండ్రికి గారాల కూతురు. తండ్రిని తన చిటికిన వేలికి చుట్టుకుంది అంటే అతిశయోక్తి కాదు. శుక్రాచార్యుడు ఆమె ఏమి అడిగినా కాదనడు.

రాక్షసులకి దేవతలకి మధ్య ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి అని ప్రత్యేకించి చెప్పక్కర్లేదు కదా. ఈ యుద్ధాలలో చచ్చిపోయిన రాక్షసులను బ్రతికించే 'సంజీవని" విద్యను ఒకదాన్ని శుక్రుడు కనిపెట్టి, తన రాజైన వృషపర్వుడికి గొప్పమేలు

**With Best Compliments from:**

Cosmic
Stone & Tile Distributors

502 (formerly 475) Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

*Wholesale distributors of:*

*Slabs & Tiles:*
Granite, Marble, Onyx
Glass & Jade
Limestone, Travertine & Quartzite
Silestone

*Tiles:*
Polished Porcelain & Glazed Porcelain
Ceramic & Concrete
Limestone & Travertine
Engineered Stone

*New Jersey's Sole Distributor for:*
SILESTONE by COSENTINO

*Also available are beautiful mosaics, chair rails, bullnose and medallions!*

చేశాడు. దాంతో దేవతలకు మహాకష్టం వచ్చి పడింది. సరే దీనికి విరుగుడు ఆ సంజీవని విద్యని రాక్షస గురువైన శుక్రాచార్యుడి దగ్గరనుంచి ఎలాగైనా సంపాదించడం. ఈ పని చెయ్యడానికి సమర్థులు ఎవ్వరా అని ఆలోచించిన దేవతలు, బృహస్పతి కొడుకైన కచుడి వద్దకు వెళ్ళారు. "యుద్ధంలో పోయిన రాక్షసులందరిని శుక్రుడు తన మృతసంజీవని విద్యతో బతికిస్తున్నాడు. మన దేవతల సైన్యం బలహీనం అయిపోతోంది. నువ్వు నీ ధైర్యసామర్థ్యాలతో ఆ విద్యని సంపాదించి తెచ్చి, మన సైన్యాన్ని కాపాడాలి. వయసులో చిన్నవాడివి, మహానియమవంతుడివి. కనుక శుక్రుడు నిన్ను తప్పకుండా శిష్యుడిని చేసుకుని ఆ విద్యని ఇస్తాడు. తన గారాల కూతురి మాట ఆ శుక్రుడు జవదాటడు. అందుకని నువ్వు ఆ అమ్మాయిని మెలకువతో మంచి చేసుకుని, ఆ శుక్రాచార్యుణ్ణి సేవించావంటే అనుకున్నది సాధించగలవు. " అని చెప్పి పంపుతారు దేవతలు.

సరేనని దేవతలకి మంచి చేయగోరిన కచుడు వృషపర్వుని పట్టణానికి చేరుకున్నాడు. అక్కడ నిరంతర వేదాధ్యయన తత్పరుడు, రాక్షసగురువు అయిన శుక్రాచార్యుణ్ణి సమీపించి, నమస్కరించి, నిజం దాచకుండా ఇలా అన్నాడు.

**క. ఏను గచుం డనువాఁడ, మ**
**హా నియమసమన్వితుఁడ, బృహస్పతిసుతుఁడన్,**
**మానుగ వచ్చితి నీకును**
**భానునిభా! శిష్యవృత్తిఁ బనిసేయంగన్**

(ఆది.తృతీయ. ప.108 )

(ఓ సూర్యునితో సమానమైన తేజస్సు కలవాడా! నా పేరు కచుడు. నేను బృహస్పతి కొడుకును, మహా నియమవంతుడిని. నీకు శిష్యుడిగా ఉండడానికి వచ్చాను.)

ఇలా అన్న ఆ అబ్బాయి సుకుమారత్వాన్ని, వినయవిధేయతలని, మాటలలోని మెత్తదనాన్ని, చక్కటి నియమాలని ఎప్పుడూ పాటించడం చేత ముఖంలో కనబడుతున్న ప్రశాంతతని చూసి శుక్రాచార్యుడు ప్రసన్నుడై , ఇతన్ని గౌరవిస్తే, ఆ బృహస్పతిని గౌరవించి నట్టే అనుకుని, చాలా సంతోషంగా యోగ్యుడైన ఆ కచుడిని తన శిష్యునిగా చేసుకున్నాడు. ఆ నాటి నుంచి కచుడు తన గురువును ఇలా సేవించడం మొదలు పెట్టాడు.

**సీ. పని యేమి పంచినఁ బదపడి చేసెద**
**ననక తన్ బంచిన యాక్షణంబ**
**చేయుచు నిజగురుచిత్తవృత్తికిఁ గడు**
**ననుకూలుఁడై వినయంబుతోడ**
**మనమునఁ జెయ్యుల మాటల భక్తి సే**
**కాకారుడై, <u>మఱి యంతకంటె</u>**
**దేవయానికి సువిధేయుడై ప్రియహిత**
**భాషణములఁ బుష్పఫలవిశేష**
**ఆ. దానములను సంతతప్రీతిఁ జేయుచు**
**నివ్విధమునఁ బెక్కులేండ్లు నిష్ఠ**
**గురుని గురుతనూజఁ గొలిచి యయ్యిరువుర**
**నెమ్మి వడసెఁ దనదునేర్పు పేర్మి.**

(ఆది. తృతీయ. ప. 110)

ఏ పనిచెయ్యమని చెప్పినా తరవాత చేస్తానని అనకుండా, చెప్పిన వెంటనే చేస్తూ, తన గురువు మనస్సుకు నచ్చినట్టుగా చాలా అనుకూలంగా ఉండి, వినయవిధేయతలతో త్రికరణ శుద్ధిగా భక్తితో గురుసేవ చేస్తూ ఉన్నాడు. – ఇక్కడ 'మఱి యంతకంటె' అన్న మాట వాడారు నన్నయ. కచుడు శుక్రాచార్యుడి వద్దకు రావడం దేవకార్యం కోసం. దాన్ని ఎలా చెయ్యాలో వివరంగా చెప్పి పంపారు వాళ్ళు.

నువ్వు యోగ్యుడివి కాబట్టి అతడు నిన్ను శిష్యుడిగా చేసుకోవడం, నీకు విద్యాదానం చెయ్యడం వీటి విషయంలో సందేహం ఏమీ లేదు. కానీ నీకు పని సులువుగా కావాలి అంటే మరొక విషయం గుర్తుంచుకోవాలి. "**దుహితృస్నేహంబునం జేసి, అద్దేవయాని పలుకులు శుక్రుడతిక్రమింపండు గావున నీ నేర్చు విధంబున దాని చిత్తంబు వడసి శుక్రు నారాధించిన నీకిష్టసిద్ధి యగు.**" ఆ దేవయాని మనసు నీ పట్ల సుముఖంగా ఉండేటట్లు చేసుకోవడం ముఖ్యం అని నొక్కి చెప్పేరు.

అందుకే 'మఱి యంతకంటె' అని అనడం. శుక్రుడికి బాగానే సేవలు చేస్తున్నాడు. అంతకంటే ముఖ్యంగా అతడు చేస్తున్నది. "**దేవయానికి సువిధేయుడై, ప్రియహితభాషణములఁ, బుష్పఫలవిశేషదానములను సంతతప్రీతిఁ జేయుచు**" - ఇక్కడ కచుడు చేస్తు

న్న పనులను వర్ణించడానికి కూడా చక్కని మాటలను ఎంచడం జరిగింది.

మొదటిది సువిధేయుడై – ఎంతో విధేయతను/నమ్రత ని చూపాడు. రెండవది ప్రియ హిత భాషణముల – అంటే చెవికి ఇంపైన మాటలే కాదు మంచిమాటలు కూడా మాట్లాడేవాడు. అంతటితో ఆగలేదే రకరకాల పళ్ళు, పువ్వులు ఎప్పుడూ తెచ్చి పెడుతూ వుండే వాడు. మరి ఈ పని ఒక వారం పాటో, నెల రోజులో చేసి ఊరుకోలేదు. "**పెక్కులేండ్లు గురుని, గురుతనూజఁ గొలిచి యయ్యిరువుర నెమ్మి వడసెఁ దనదునేర్పు పేర్మి.**" చాలా సంవత్సరాలు గురువుగారిని, వారి అమ్మాయిని సేవించి వారి అభిమానాన్ని పొందాడు. ఇదంతా తన నేర్పరితనంతో చెయ్యగలిగాడు.

ఈవిధంగా బృహస్పతి కొడుకు వచ్చి తమ గురువుగారి ఇంట తిష్ఠవెయ్యడం రాక్షసులు కనిపెడుతూనే ఉన్నారు. శత్రు వర్గం మనిషి తమ గురువుకి ఆత్మబంధువు కావడం చూసి సహించలేక పోయారు రాక్షసులు. కచుడిని తొలగించడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఒకసారి హోమధేనువులని కాస్తూ ఒంటరిగా అడవిలో తిరుగుతున్న కచుడు వాళ్ళ చేత దొరికాడు. అతడిని చంపి ఒక చెట్టు బోదెకు కట్టేసి పోయారు. పొద్దు కునకడంతో తమ కాపరిలేకపోయినా అలవాటు చొప్పున ఇల్లు చేరుకున్నాయి హోమధేనువులు. వాటితో బాటు కచుడు రాకపోవడంతో దేవయాని చాలా కంగారు పడింది. తనకి వచ్చిన ఇబ్బందిని కాని, కష్టాన్నిగాని మనసులో ఉంచుకుని బాధ పడ వలసిన అవసరం ఆమెకు లేదు. తను గొడవ పెడితే వినడానికి తండ్రి సిద్ధంగా ఉంటాడు అని తెలిసిన ఆమె వెంటనే వెళ్ళి తండ్రితో ఇలా అంది.

**ఉ. వాఁడి మయూఖముల్ గలుగువాఁ డపరాంబుధిఁ**
**గ్రుంకె, ధేనువుల్**
**నేఁడిట వచ్చె నేకతమ, నిష్ఠమెయిన్ భవదగ్నిహోత్రముల్**
**పోఁడిగ వేల్వఁ గాఁ బడియెఁ, బ్రొద్దును బోయెఁ గచుండు**
**నేనియున్**
**రాఁడు వనంబులోన మృగరాక్షసపన్నగ బాధ నొందెనో!**

(ఆది. తృతీయ. ప. 112)

* ఇది ఇందాక మనం అనుకున్న పువ్వు గుర్తు పద్యాలలో ఒకటి. తీక్షణమైన కిరణాలు గల ఆ సూర్యుడు పడమటి సముద్రంలో మునిగాడు. అంటే సూర్యాస్తమయం అయింది. ఇవాళ గోవులు


This Page is sponsored by Pediatric and adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

*Board Certified in Pediatrics*
*Experienced and individualized care*

Daytime, evening, or weekend appointments available

*On call 24 hours a day, 7 days week for emergencies*
*Free pre-natal consultation*
*Most insurance plans accepted*

Attending pediatrician at:
*Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center*
*JFK Medical Center ▪ Somerset Medical Center*

▪ *Two convenient locations* ▪

*676 Route 202-206 North, Building 2*
*Bridgewater, New Jersey*
*(908) 927-1155*

*1667 Oak Tree Road*
*Edison, New Jersey*
*(908) 927-1155*

ఒంటరిగా ఇక్కడికి (మన ఆశ్రమానికి) చేరుకున్నాయి. ఆశ్రమం లో నీ హోమాగ్నులకు చక్కగా ఆహుతులు అర్పించబడ్డాయి. అంటే నిత్యకర్మలు సవ్యంగా జరిగాయి. చీకటి పడింది. కచుడు మాత్రం రాలేదు. అడవిలో జంతువులచేతో, రాక్షసులచేతో, పాము లచేతో బాధింప బడ్డాడేమో! – అని పై పద్యానికి భావం.

ఇది స్వభావోక్తి అనే నిరాడంబరమైన అలంకారాన్ని పెట్టు కుని కూడా దివ్యంగా వెలిగే పద్యం. చదవడానికి సన్నివేశంలో సూర్యాస్తమయం అయి వెలుతురు తగ్గినా, ఈ పద్యం మాత్రం నన్నయగారి అక్షరరమ్యతను, పలుకుతీరును, చక్కని గాంభీర్య గుణాన్ని పోగుపోసుకుని ఆశ్రమంలో వెలుగుతున్న అగ్నిహోత్రాల కాంతిలా కనబడుతుంది.

దేవయాని ఇలా అనగానే శుక్రుడు తన దివ్య దృష్టితో రాక్షసులచేత చంపబడిన కచుడిని చూసి, కచుడిని తెమ్మని మృతసంజీవనిని పంపాడు. అది అడవికి వెళ్ళి కచుడిని బ్రతికించి వెంటబెట్టుకుని వచ్చింది. అప్పుడు తండ్రి, కూతురు చాల సంతో షించారు. ఇలా కొంతకాలం జరిగింది. పట్టువదలని రాక్షసులు అడవికి పూలు తేవడానికి వెళ్ళిన కచుడిని మళ్ళీ పట్టుకుని చంపారు. అంతటితో ఆగకుండా అతడిని కాల్చి ఆ బూడిదను మద్యంతో కలిపి తమ గురువు అయిన శుక్రుని చేత తాగించారు.

ఇంతకుముందు లాగే రాత్రి అయినా కచుడు ఆశ్రమానికి రాకపోవడంతో దేవయాని దుఃఖితురాలై తండ్రి దగ్గరకు వెళ్లి "కచుడు ఈ రోజు కూడా రాలేదు. రాక్షసులచేత చంపబడి ఉంటా డు" అని మొరపెట్టుకుంటుంది. దానికి " ఆ రాక్షసులు అధికార గర్వంతో ఆ కచుడి మీద పగ కొద్ది చంపుతారు. అతడు సత్పురు షుడు కనుక సద్గతులు పొందుతాడు. అతనిని గురించి నువ్వు దుఃఖపడవలసిన అవసరంలేదు." అంటాడు తండ్రి. దానికి దేవయాని కచుడు సామాన్యుడు కాదని, " అంగిరసునికి మనుమ డు, బృహస్పతికి కొడుకు, రూపవంతుడు, గుణవంతుడు, మీకు శిష్యుడు. ఇలాంటివాడు నిష్కారణంగా రాక్షసుల చేత చంపబడితే నేను శోకించకుండా ఎలా ఉండగలను?" అని ప్రశ్నిస్తుంది. అంతే కాదు పెద్దపెట్టున ఏడుస్తూ, కచుడిని చుస్తే కాని ఆహారం ముట్టు కోను అని పంతం కూడా పడుతుంది. దానితో ఆ రాక్షసగురువు గత్యంతరం లేక శిష్యుని కోసం అంతటా దివ్యదృష్టితో వెదికి, చివరకి అసురులు తాగించిన మద్యంలో కలిసి తన కడుపులో బూడిదగా ఉన్నాడని గ్రహించాడు.

ఏంతో శ్రమ పడి అనేక జన్మలలో సంపాదించిన జ్ఞానం మద్యపానం చేసినవారికి క్షణంలో పోతుందే. ఇలాంటి పనిని మనుషులు చెయ్యవచ్చునా? అని, తన మద్యపానం ఎలాంటి దుష్పరిస్థితికి దారి తీసిందో తెలుసుకున్నాడు.

**క. భూసురులాదిగఁ గల జను**
**లీసుర సేవించిరేని యిది మొదలుగఁ బా**
**పాసక్తిఁ బతితు లగుదురు**
**చేసితి మర్యాద దీనిఁ జేకొనుఁడు జనుల్**

(ఆది. తృతీయ. ప. 121)

ఈ నాడు మొదలుకొని బ్రాహ్మణులు మొదలుగా గల ప్రజలు ఎవరైనా సరే మద్యం సేవిస్తే పాపకర్మల పట్ల ఆసక్తి కలిగి అధోగతి పాలవుతారు – అన్న కట్టుబాటును నేను చేస్తున్నాను అని ప్రకటించాడు.

ఇలా శపించిన తరవాత తన కడుపులో ఉన్న కచుడిని బ్రతికించాడు. అతని గర్భంలో ఉన్న కచుడు. 'అయ్యా! నాకు శరీరాన్ని, ప్రాణాన్ని ఇచ్చారు. మీనుంచి బయటకు వచ్చే ఉపా యం కూడా మీరే చెప్పాలి' అని ప్రార్థిస్తాడు. ఈ కచుడు నా పొట్ట నుంచి బయటికి రావాలంటే చీల్చుకు రావడం ఒక్కటే మార్గం. అలా జరిగితే నేను బ్రతికి ఉండను. నన్ను అతడు తిరిగి జీవింప జేయాలంటే నేను అతనికి సంజీవని మంత్రం ఉపదేశించవలసిందే అని నిర్ణయించుకుని అతనికి మంత్రోపదేశం చేస్తాడు. తూర్పుకొండ గుహద్వారం నుంచి ఉదయిస్తున్న పూర్ణచంద్రుని లాగ శుక్రుని గర్భంనుంచి కచుడు బయటకు రావడం జరిగింది. అటు తరువాత శుక్రాచార్యుడు కచుని చేత బ్రతికించ బడ్డాడు. అది ఎలా ఉందంటే ..

**తే. విగతజీవుఁడై పడియున్న వేదమూర్తి**
**యతనిచేత సంజీవితుఁ డై వెలింగె**
**దనుజమంత్రి యుచ్చారణ దక్షు చేత**
**నభిహితం బగు శబ్దంబు నట్ల పోలె.**

(ఆది.తృతీయ. ప. 127)




**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

ప్రాణం లేక పడివున్న శుక్రాచార్యుడు ఆ కచుని చేత బ్రతికించబడి, శబ్దాలని సక్రమంగా ఉచ్చరించగల సమర్ధుడైన వాని నోట నుంచి వచ్చిన శబ్దంలా వెలిగిపోయాడు. నిజానికి ఇక్కడ కచుడు చక్కగా మంత్రాన్ని చదవడం వల్లే అతడు పునర్జీవితుడు అయ్యాడు. ఉచ్చారణా దక్షుడైన వాని నోట వచ్చే శబ్దంలా ప్రకాశించాడు అనడం ఎంతో చక్కని ఉపమానం.

తరువాత కొంతకాలానికి కచుడు గురువు ఆజ్ఞపొంది తిరిగి దేవలోకానికి ప్రయాణమవుతూ, అతి సున్నితంగా ఆ విషయాన్ని దేవయానికి చెబుతాడు. అప్పుడు ఆమె వియోగ దుఃఖాన్ని భరించలేక కచుడితో " నువ్వు గుణవంతునివి, బ్రహ్మచారివి, నేను కన్యను, నేను నా మనసులో నిన్ను ప్రేమించాను. కనుక మన ఇద్దరికీ వివాహం అయినట్టే. నాతండ్రి దయవలన మృతసంజీవని విద్యను గ్రహించావు. ఇప్పుడు దానితో బాటుగా వివాహం చేసుకుని నన్నుకూడా గ్రహించు, నాకు సంతోషం కలిగించు" అంటుంది

ఇది విన్న కచుడు నీవు గురుపుత్రివి. లోకంలో గురువులు శిష్యులకి తండ్రి వంటి వారు. కాబట్టి నువ్వు సోదరితో సమానురాలివి. నన్ను వివాహం చేసుకోవాలి అనుకోవడం ధర్మ విరుద్ధం అని చెబుతాడు. ఎప్పుడు తనకు కావలసిన దాన్ని సాధించుకునే దేవయానికి ఈ మాటలు నచ్చలేదు. 'నా కోరికను కాదన్న నీకు మృతసంజీవని విద్య పనికి రాకుండా పోతుంది' – అని శపిస్తుంది. దానికి కచుడు "నేను ధర్మం తప్పని వాడిని కాబట్టి సంజీవని మంత్రం నాకు పనిచెయ్యక పోయినా నేను ఉపదేశించిన వారికి పనిచేస్తుంది. నువ్వు మాత్రం అధర్మంగా ఆలోచించావు కాబట్టి నీ వివాహం బ్రాహ్మణునితో జరుగదు" - అని ప్రతి శాపం ఇస్తాడు.

అటుపైన అతడు స్వర్గానికి వెళ్ళి ఆ సంజీవని మంత్రాన్ని దేవతలకు ఉపదేశించి, బుద్ధిమంతుడై దేవతలకి హితం చేస్తూ ఉండిపోయాడు.

అదీ నన్నయగారు భారతంలో చెప్పిన ఒక చక్కని కథ. ఇంక కచుడి చేత శపించ బడ్డ దేవయాని సంగతి ఏమైంది? తన మాటే చెల్లాలి అనే మంకు పట్టు ఉన్న దేవయానిలో మార్పు వస్తుందా? తదుపరి దశలో ఆవిడ జీవితం ఎలా గడిచింది? యయాతి కొడుకైన పూరుడు వంశకర్త ఎలా అయ్యాడు? అన్న విషయాలని "దేవయాని-శర్మిష్ఠ-యయాతి" కథలో కలుసుకుని తెలుసుకుందాం.

## బహుమతులు, నాడు-నేడు

భారతి భావరాజు

ఒకరోజు ఎప్పటిలాగే ప్రొద్దున్నే మెదటి కప్పు కాఫీ తో బాటు అమెరకా టి.వి. లో వార్తలతో మొదలయింది నా రోజు. ప్రపంచ వార్తలు, అమెరికా వార్తలన్నీ చెప్పాక, చివరిగా అందర్నీ ఆనంద పరచే సరదా వార్త చదువుతున్న అమ్మాయి చెప్పినది మీరు విన్నారో లేదో! అసలు వార్తేమిటంటే, ఒకరు వాళ్ళ పెంపుడు కుక్కకి(టామీ అందాం) పుట్టినరోజని గుర్తుచేస్తూ పార్టీకి మిగత పెంపుడుకుక్కల యజమానుల కుటుంబాలని ఆహ్వానంతో బాటు, టామీకి తేవలిసిన బహుమతులు 'గిఫ్ట్ రిజిస్ట్రీ'లో సూచించారట. ఆ బహుమతులతో టామీ ఎంత సంతోషిస్తాడో చెప్తూ వచ్చిన ఆ జాబితా ఈమెయిల్, టి.వి.లో చూపారు. మరీ టామీకి ఇదంతా తెలుసునా అన్న అనుమానం వచ్చింది నాకు!

ఒక ఏడాది క్రితం మాకొక పుట్టినరోజు పిలుపు వచ్చింది. తలితండ్రులు వాళ్ళ బాబు మొదటి పుట్టినరోజుకి ఆ బాబు, తనే రాసినట్టుగా పార్టీకి ఆహ్వానంలో తన ఫోటోతో బాటుగా, తనకి నచ్చిన ఆట వస్తువులు, బట్టలు వగైరాల లిస్టుతో సహా పంపాడట. సంవత్సరం దాటకుండానే ఎంతో ఆలోచనతో పంపిన ఆ ఆహ్వానం వాళ్ళ బాబు పెద్దయ్యాక తనే రాశానంటే ఏమనుకుంటాడో మరి!

సుమారు పది సంవత్సరాలక్రితం అనుకుంటా, ఒక వధూవరులు బహుమతులు 'గిఫ్ట్ రిజిస్ట్రీ' వస్తు రూపంగా కాక వివాహం తరువాత, వెళ్లబోయే హనీమూన్ సందర్భంలో, తమ విదేశయాత్రకి ఖర్చులు - అంటే వాళ్ళ ప్రయాణ ఖర్చులు, హోటల్ ఖర్చులు, రెస్టారెంట్స్ భోజనాలకి, సూవనిర్ల షాపింగ్ కి ఈవిధంగా వాళ్ళు చూడబోయే ప్రదేశాలకయ్యే ఖర్చులని వివరంగా జాబితా తాయారు చేసి పెళ్లి సుభలేఖతో పంపారు. బంధుమిత్రులు ఆ జాబితాలోని దేనికయినా వధూవరులకి పెళ్లి బహుమతిగా స్పాన్సర్ చేయవచ్చన్నారు. ఆరోజుల్లో అదొక క్రొత్త పద్ధతే మరి!

# BALACHANDAR JAYARAMAN CPA LLC

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**719 Inman Avenue, Suite # 201, P.O. Box 117**
**Colonia, NJ 07067**
**www.jayaramancpa.com**

**Email: Bala@JayaramanCPA.com**
**732-943-7605 (Tel)**
**732-539-0924 (Cell)**
**732-909-7122 (eFax)**

**Member: AICPA**
**Member: NJSCPA**
**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

## Prompt & Individual Attention by a CPA

**On-Time Performance** **High Customer Satisfaction**

- *Tax Planning, Preparation and Representation*
- *Accounting and Auditing Services*
- *New Business Consultation*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*

*For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

*CALL BALA JAYARAMAN CPA @ 732-943-7605*

మరి కొంతకాలం తరువాత, ఒక వధూవరులు తమకి మంచి ఉద్యోగాలు ఉన్నాయని, బహుమతులు అవసరంలేదన్నారు. వివాహానికి వచ్చి తమని ఆశీర్వదించడమే వాళ్ళు కోరుకున్న బహుమతన్నారు. ఒకవేళ వస్తు, డబ్బు రూపంలో బహుమానంగా వారికి ఇవ్వాలనుకున్నవారు, వారికి నచ్చిన "**స్వచ్ఛందసేవా" సంఘానికి దానం చెయ్యమని** కోరారు. ఇప్పటికీ కొందరు ఈ పద్ధతి పాటిస్తున్నారు. కొందరు తమకిద్దామనుకున్న డబ్బుని, తీవ్రమైన జబ్బుల నివారణకై జరిగే పరిశోధనాలయాలు, వాటిని ప్రోత్సహించే సంఘాలకి ఇవ్వమని కోరుతున్నారు. వధూవరుల తరఫున ఇచ్చిన ఈ దానధర్మాలు అవసరమైన ప్రజానీకానికి ఉపయోగ పడాలని వారి కోరిక. ఇది మెచ్చుకోదగ్గ విషయం.

పైన చెప్పిన వన్నీ మచ్చుకే. 'గిఫ్ట్ రిజిస్ట్రీ'లలో అంతరార్థం ఏమంటే, ఎలాగా వివాహానికి, పుట్టినరోజులకి, శుభకార్యాలకి, చేతిలో బహుమతితోనే హాజరవుతాము. అదే మనకి నచ్చినదానికన్నా, ఆ శుభకార్యము జరుపుకునే వారికి నచ్చినది, అవసరమైనవది, ఉపయోగపడే బహుమతిని జాబితాలో చూసి, సులభంగా కొని ఆ పార్టీలకి పట్టుకెళ్ళడం. క్రొత్తలో ఈ పద్ధతి వింతగా అనిపించినా, గత 20 సంవత్సరాల నుంచీ మనందరికీ అలవాటయింది. అంతకు పూర్వం, పెళ్ళిళ్ళకి వధూవరులను ఆశీర్వదించి ఇచ్చిన రెండు టోస్టర్లు, మూడు మిక్సీలు, ఐదు ఫ్లవర్ వేజులు, ట్రేలు, అట్టే నచ్చని ఆర్ట్ పీస్ లు వాడుకోలేక, వదల లేక అందరి ఇళ్ళలో ఒక మూల దాచడం జరిగేది. చాలాకాలం తరువాత అదే దంపతులు, వాడలేని వారి బహుమతుల్ని మరొక వధూవరులకి ఇవ్వడము, అవి మళ్ళీ మరో ఇంటికి చేరుకోవడం అందరం వినే వుంటాము. వినడమే కాదు అదే పని మనం కూడా చేశాం అనుకుంటా! దీనినే "రీ-గిఫ్టింగ్" అని ఇంగ్లీషులో వినే వుంటారు.

మా తరంలో పెళ్ళికి వెండి, బంగారం, పట్టుబట్టలు లేక, కొంతమంది డబ్బు బహుమతిగా పురోహితుడిచే పెళ్ళిలో ఇస్తున్న వారి పేర్లు చదివించి మరీ ఇచ్చేవారు. ఇంటికి ఉపయోగపడే స్టీలు వస్తువులు కూడా ఇచ్చేవారు, వాటి మీద ఇచ్చిన వాళ్ళ పేర్లు చెక్కించి మరీ.

అమెరికా వచ్చాక, ఎవరింటికి వెళ్ళినా, అతిథులగా ఏదో ఒక వస్తువు బహుమతిగా పట్టుకెళ్ళడం అలవాటయింది. ఇండియాలో మన ఇంటికొచ్చినవారికి మనదేశపు ఆచారం ప్రకారం


CELEBRATING OUR 100TH ANNIVERSARY

WEIDEL REAL ESTATE

THE WAY HOME | SINCE 1915



Enhancing our clients experience through exceptional service, open communication, and expert marketing knowledge has been a Weidel tradition since 1915. I am proud to carry on this tradition by providing my clients with experience, dedication, professional knowledge and personal attention. Please contact me for all your Real Estate needs. Buying or selling a home is one of the most important decisions you make in your life. You need a knowledgeable and trustworthy Realtor for that job. You can trust me with that. I have a proven track record of helping my clients achieve their goals and can make your real estate transaction smooth, easy and stress free and a pleasant experience.

Member, National Association of Realtors.
Member, New Jersey Association of Realtors.
Member, Mercer County Association of Realtors.
Member, TREND, multiple listings

**Prema Pinninti**
*Realtor / Sales Associate*

O: 609-921-2700
C: 908-938-4971
*ppinninti@weidel.com*

**WEIDEL.COM**

At the Courtyard | 190 Nassau St | Princeton, NJ 08540

ఆతిధ్యంతోబాటు బట్టలో, వెండి వస్తువో, డబ్బో, ఏమి కుదరకపోతే కనీసం ఫలం చేతిలో ఇవ్వడం అలవాటు. 'ఇండో-అమెరికన్లు'గా రెండూ చెయ్యడం అలవాటయింది మనలో చాలామందికి. నాకు అమ్మ చెప్పిన ఒక సామెత గుర్తుకొస్తోంది."మా ఇంటికొస్తే నాకేం తెస్తావ్? మీ ఇంటికొస్తే నాకేం పెడతావ్?" అన్నట్టే, ఈనాటికీ రెండూ చేసేవాళ్ళు ఇప్పటికీ వున్నారు. అందులో నేను కూడా వున్నాను. ఎవరింటికేనా వెళ్ళినప్పుడు ఓ చిన్న బహుమతి పట్టుకెళ్ళడం, ఎవరైనా వచ్చినప్పుడో చిన్న బహుమతి చేతిలో పెట్టడం.

అమెరికాలో పుట్టి పెరిగిన మా అమ్మాయిలకి అర్థం కానిదేమంటే, వాళ్లకు తెలిసినంత వరకు, అమెరికన్స్ బంధు మిత్రులింటికి 'చుట్టం చూపుగా' వెళ్ళినప్పుడు వారి ఆతిధ్యం తీసుకుంటున్నారు కనుక, వారి అభిమానానికి సూచనగా ఒక వస్తువో, పుష్పగుచ్ఛమో, తినుబండారమో తీసుకెళ్తారు. కానీ, ఆతిథ్యమిచ్చిన బంధుమిత్రులు ఆతిథ్యమివ్వడమే కాక తిరిగి ఇంటికి వచ్చిన అతిథులకి తిరిగి బహుమానాలివ్వడం ఎందుకు? ఆలోచిస్తే నిజమే కదా అనిపిస్తుంది.

ఏది ఎలావున్నా, అన్నింటికన్నా బహుమతులు ఇచ్చే వారికి అన్నివిధాల తృప్తినిచ్చేది, అట్టే ధనము లేక కష్టములో ఉన్న వారికి, ఉపయోగపడే వస్తువో, ధనమో ఇచ్చి వారిని ఆదు కున్ననాడు. అలనాడు కృష్ణ భగవానునికి అటుకులు కానుకగా ఇచ్చిన కుచేలుడుకి, ఆ శ్రీ కృష్ణుడు ఎంతో తృప్తితో, పరవశుడై సకల సౌభాగ్యాలనిచ్చాడట.

అమెరికాలో పుట్టి పెరిగిన మా అమ్మాయిలు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నప్పుడు అప్పటి ఆచారం ప్రకారం గురు వులకి గౌరవంగా ఏపిల్ పండు బహుమతిగా ఇచ్చిన విద్యార్థులు, స్వహస్తాలతో చేసిన చిన్న కానుకలు ఇవ్వడం ఎంతో విలువైనవి. ఇప్పుడు, మా మనవల తరంలో, గురువులకి, శిష్యులు అమ్మ కొని ఇచ్చిన 'గిఫ్ట్ కార్డ్' ఇవ్వడం, ఆ డబ్బుతో తమకు నచ్చిన వస్తువు గురువులు కొనుక్కోవడం మామూలయింది. పుట్టినరోజు జరుపుకునేవారికి, గ్రాడ్యుయేట్లకి, అప్పుడే పుట్టిన పిల్లలకి, గృహప్రవేశానికి, వార్షికోత్సవాలకి, ఏమి ఇవ్వాలో తోచని శుభ కార్యాలకి 'గిఫ్ట్ కార్డ్' ఇవ్వడం ఇచ్చేవాళ్ళకి, పుచ్చుకునేవాళ్ళకి, తృప్తినిస్తున్నాయి.


Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

**New Patients Welcome!**

**We handle the health care needs of infants, children and adolescents.**

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

అమెరికాలో క్రొత్తగా వింటున్న మాటలు "paying forward". అంటే మనకి ఒకప్పుడు వచ్చిన భోగభాగ్యాలని గుర్తుం చుకుని, పరిచితులయినా, కాకపోయినా మరోవిధంగా చెయ్యగలిగి నంత సహాయం వారి అవసరాన్నిబట్టి చెయ్యడం. మన భాగ్యాన్ని నిర్భాగ్యులతో పంచుకోవడం అన్నమాట. మరికొందరు వారి పేరు ప్రఖ్యాతులు బహిరంగంగా చెప్పుకోవడానికి ఇష్టపడరు. ఎవరికీ తెలియకుండా, తమ పేరు తెలుపకుండా అనామధేయంగా (గుప్తంగా)గా అంటే పరోక్షంగా దాన ధర్మాలు (గుప్త దానాలు) చేస్తుంటారు. ఇదీ అల్లాంటిదే!

ఈవిధంగా బహుమతుల గురించి ఎంతైనా చెప్పు కోవచ్చు. మనం ఎవరికైనా ఒక బహుమానం ఇచ్చినప్పుడు అది తీసుకొన్న వారికి సంతోషం కలిగించాలి. అప్పుడే ఇచ్చినవారికి కూడా సంతోషం కలుగుతుంది. అన్నీ ఉన్నవారికి ఏదో ఒక కానుక ఇవ్వాలనుకోవడం కన్నా వారికి మన ఆదరాభిమానాలతో బాటు, శుభాకాంక్షలని అందిస్తూ, గౌరవ మర్యాదలతో వేడుకలు జరపడమే సమంజసమేమో!

## ఇంగ్లీషు లేక తెలుగు - ఏది కావాలి?

డా.గవరసాన సత్యనారాయణ

ఇంగ్లీషు వాడు తెలుగు గడ్డపై అడుగు పెట్టి ఇంకా 404 సంవత్సరాలు కాలేదు. వేల సంవత్సరాలకు పైబడి ఉన్న తెలుగు ను కాదని, తెలుగు నడిబొడ్డుపై ఇంగ్లీషు రాజ్యమేలుతోంది! హైదరాబాదు, కాకినాడ, విశాఖపట్టణము నగరాలలో, నా శ్రీమతి నేనూ కలసి, తెలుగు సాహితీ సభలకు వెళ్ళాము. ఎక్కడ చూసి నా ఇంగ్లీషు భాషలో స్టేజి మీద రాతలు, ఇంగ్లీషులో ఉపన్యాసాలు విని, ఆంధ్రదేశపు నడిబొడ్డుపైనే తెలుగునకు కాలము చెల్లిందని బాధపడ్డాము. నేను చిన్నపుడు తెలుగు చదువుకున్న గవర్న మెంటువారి బడి, ఈరోజున ఇంగ్లీషు బడిగా మారిపోయింది అని చెపితే అశ్చర్య పోనక్కరలేదు.

ఇంగ్లీషు భాషకు ప్రాధాన్యత రావడానికి కారణం మెకాలే ప్రభువు కావచ్చు. కాని నా అవగాహనలో ఇది కారణం కాదు. ఇంగ్లీషు వారికి కులముతో ముడిపడిన విద్య కాక, తమ పిల్ల లోపాటు అందరికి (వారి దగ్గర పనిచేస్తున్న పనివారి పిల్లలకు) ఇంగ్లీషును నేర్పారు. ఆరోజుల్లో టీచరుగాను, పాస్టరుగాను ఒక్కరే ఉండేవారు. కొందరు ఆంగ్లభాష నేర్చుకుని, ఇంగ్లీషు వారు పెట్టిన ఫాక్టరీలలో ఉద్యోగాలు సంపాదించేరు. మతం మార్చుకోకుండా తెలివిగా ఇంగ్లీషు నేర్చుకుని కొందరు ఉద్యోగాలు సంపాదించేరు. ఇపుడు అమెరికా వస్తున్నవారికి ఇంగ్లీషు రాకపోతే వారికి ఉద్యో గాలు వచ్చేవా? ఆరోజుల్లో, ఈరోజుల్లో, ఆంగ్లభాషపై మక్కువ ఉండ టానికి కారణం ఉద్యోగమేకదా?

ఒకప్పుడు సంవత్సరానికి ఒక్కసారి జీతాలు ఇచ్చేవారు. బ్రిటిషువారి పుణ్యమా అని నెలకు ఒకసారి జీతాలు ఇస్తున్నారు. సంవత్సరానికి ఒకే పంట రావటము వల్లన , జీతాలు సంవత్స రానికి ఒక్కసారి ఇచ్చేవారు. వ్యవసాయముపై ఆధారపడిన వీరు, బ్రిటిషు వారు ఇస్తున్న నెల జీతాలకు అబ్బురపడి ఉద్యోగాలలో చేరేవారు. ఇపుడు హెచ్చుజీతాల కోసం ఇండియా నుండి అమెరి కా వెళ్ళుతున్నారు. అవే జీతాలు ఇండియాలో ఇస్తే అమెరికా ఎంతమంది వచ్చేవారు?

రాజకీయ నాయకులు ఇండియా గురించి చెప్పేటపుడు, అది ఒక పెద్ద ప్రజాస్వామిక దేశమని, అమెరికా గురించి చెప్పేటపుడు, ఇది మొదటి ప్రజాస్వామ్యదేశమని చెపుతారు. ఇది స్థూలముగా చూస్తే, నిజమే కదా అనిపిస్తుంది. కాని సాంఘిక పరి స్థితులు వేరు. ఇండియాలో లంచము ఉంటే, అమెరికాలో జాతి విచక్షణ ఉన్నాయి. ఇండియాలో కులవిచక్షణ ఉంది, అమెరికాలో లంచము లేదు. ఇవేకాక రెండుదేశాలలో జీవన సరళి వేరు. దేశీ యులకి జీతం ముఖ్యం, తెల్లవారికి జీవన సరళి ముఖ్యం. ఇందు లో భాషకు ప్రాధాన్యత లేదు. అందువల్లనే ఇంగ్లీషుకి దేశీయులు ప్రాముఖ్యతను ఇచ్చి తెలుగు భాషను వెనుక పెడుతున్నారు. తెలుగుజ్యోతి సంపాదకులు తెలుగులో రాసేవారు కరువై పోతు న్నారని బాధపడుతున్నారు!

తెల్లవాడి అడుగు తెలుగు నేలపై పడింది ఎపుడు? చరిత్ర ను తిరగ వేయాలి. వాస్కోడగామా 1498 సంవత్సరములో వచ్చా

డని మనం చరిత్రలో చదువుకున్నాము. అతను దేశానికి పశ్చిమ తీరములొ నున్న కేలికట్ ను చేరుకున్నాడు. తెలుగు నేలపై అడుగువేయలేదు. కాని ఆతరువాత వచ్చిన మత బోధకులు తెలుగు దేశము వచ్చి, హిందువులను క్రైస్తవులుగా మార్చారు. వీరిని 'బుడతకీచులు ' గా తెలుగువారు పిలిచేవారు. బుడతకీచుల భాష నిలబడలేదు. ఆ తరువాత డచ్చివారు వచ్చారు. మచిలిపట్టణము లో డచ్చివారు వర్తకము కొనసాగించారు. అపుడే నాణెములను ముద్రించినట్లు రుజువులు ఉన్నాయి. మీర్ జుంలా 1657లో డచ్చివారికి రూపాయల నాణెములను ముద్రించుటకు వీలుగా ఉత్తర్వులు జారీ చేసాడు. బ్రిటిషువారి 'ఈస్ట్ ఇండియ కంపెనీ' రాయల్ చార్టెర్ ద్వారా 1600 సంవత్సరములో 'ది గవర్నర్ అండ్ కంపెనీ ఆఫ్ మర్చెంట్స్ ఆఫ్ లండన్ ట్రేడింగ్ ఇంటు ద ఈస్ట్ ఇండీస్' గా ఏర్పడినా, 1611 సంవత్సరములో మాత్రము బ్రిటిషు వారు మచిలిపట్టణములో ఫాక్టరీని పెట్టారు. 'ది ఫ్రెంచి ఈస్ట్ఇండియా కంపెనీ'ని 1664లో నెలకొల్పారు. ఆ తరువాత ఫ్రెంచివారు భారతదేశానికి వచ్చారు. ఫ్రెంచివారు యానామును పరిపాలించినట్లు తెలుగు వారికి తెలుసు. కాకినాడ నివాసి అయిన శ్రీ .శే . నిమ్మకాయల సుబ్బారావుగారు యానాములో ఫ్రెంచి భాషను నేర్చుకున్నట్లు చెప్పారు. ఆతరువాత ఫ్రెంచికంపెనీ అయిన 'డెబొ కంపనీ'కి అధిపతి అయ్యారు. బుడతకీచుల భాష గోవాలో, ఫ్రెంచి భాష యానాములో, పుదుచ్చేరిలో పలికితే , ఇంగ్లీషు భాష దేశమంతటా పాకింది. హిందీతో పాటు సమానముగా ఇంగ్లీషు భాషకు భారత రాజ్యాంగములో స్థానము కల్పించారు.

ఇది పాత చరిత్ర. అమెరికాలో తెలుగు భాష చరిత్ర అట్లాంటాలో శ్రీ. శే. ఆచార్య పెమ్మరాజు వేణుగోపాలరావుగారితో ప్రారంభమైంది.

ఆనాడు 1966 సంవత్సరములో వేణుగోపాలరావుగారు ప్రేమగా ఇంటికి తీసుకునివెళ్ళి ఆతిధ్యమిచ్చారు. ఆరోజుల్లో తెలుగులో సైన్సు పత్రికలు లేవు. అమెరికాలో తెలుగు పత్రిక లేదు కాబట్టి, కొత్త పత్రికను పెట్టి సైన్సు వ్యాసాలు ప్రచురిస్తే బాగుంటుందని 'తెలుగు భాష పత్రిక' ను ప్రారంభించాము. చందాలకోసం తెలుగు వారిని అడిగితే, తెలుగులో ఎందుకండీ? అనేవారు కొందరు, ఇంగ్లీషులో ప్రచురించుదామని ప్రయత్నిస్తే, ఇప్పటికే బోలెడన్ని పత్రికలు ఉన్నాయి కదా 'తెలుగు భాష పత్రిక' అవసరమేమిటి? అనేవారు కొందరు. ఇపుడు 2015 సంవత్సరములో, 'తెలుగు జ్యోతి'కి తెలుగులో వ్యాసాలు ఎక్కువ రావటం లేదని సంపాదకులు బాధపడటములో ఆశ్చర్యము లేదు.

భాషా శాస్త్రవేత్తలు 2050 సంవత్సరము నాటికి ప్రపంచములో ఉన్న 3,000 భాషలు కనుమరుగవుతాయని చెపుతున్నారు. అందులో తెలుగు ఉందా? అనేది నా అనుమానము. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడినపుడు, తెలుగువారికి ఒకే రాష్ట్రము ఉండేది. ఇపుడు రెండు రాష్ట్రాలు ఉన్నాయి. హెచ్చు జీతము కోసం తెలుగువారు అమెరికా రాక మానరు. అందువల్ల తెలుగు భాషకు ముప్పు లేదు.

కాని మరి తెలుగు జ్యోతి సంగతి ఏమిటీ ?

References:

1. South India. David Abram, Rough Guides (Firm), Nick Edwards -2003. https://books.google.com/books?isbn=1843531038 (St Francis Xavier arrived in the Portuguese trading colony of Goa in 1552 to convert and establish missions to reach out to the ... appealing to those of the lower and sub-castes, and in the South mass conversions took place in Andhra Pradesh.)
2. The Influence of English on Telugu Literature, 1800-1950: Golla Narayanaswami Reddy. Professor G.N. Reddy Sixtieth Birthday Felicitation Committee, 1988. (The Portuguese visited the courts of Vijayanagar and were the first Europeans to trade in Andhra. They called the Andhras, Gentoos.)
3. The Portuguese in India. M. N. Pearson. Cambridge University Press, Nov 2, 2006.
4. Indo-Portuguese history: sources and problems. John Correia-Afonso. Oxford University Press, 1981
5. THE STORY OF FORT ST. GEORGE, CHENNAI."In the year 1611, Machilipatnam became the first British trading centre in the Bay of Bengal." In http://livelystories.com/2014/01/10/the-story-of-fort-st-george-chennai/
6. Dutch India. http://en.wikipedia.org/wiki/Dutch_India
7. French India. http://en.wikipedia.org/wiki/French_India
8. Whole Earth Catalog. http://www.wholeearth.com/issue/2100/article/138/disappearing.languages

## రామ చిలుక

ఫణి డొక్కా

సీతమ్మ వాకిట సిరిమల్లె చెట్టు
సిరిమల్లె అంటు పై చిన్నారి చిలకమ్మ
చిలకమ్మ నేర్చింది శ్రీ రామ పదమూ
ఆ పదమే, ఆర్తజన కైవల్య పధము

బుజ్జి రామయ్య బువ్వ తినలేదనుచు
తల్లి కౌసల్య తల్లడిల్లేనంట
అజుని కొమరుండపుడు అద్దాన జాబిల్లి
చూపి తినిపించెను "ఛూ" మంత్రమేసి

ముని యాగము గాచి , తమ్మునితో గలసి
ముని యజ్ఞమును గాంచ మిధిల చేరిన
యంత
మా తోటలో మల్లె చెట్టు చాటుగను
నే కాంచినానమ్మ నా మనోహరు

విల్లెత్తి పట్టెనే వీరులందరూ చూడ
విల్లెక్కు పెట్టెనే, విస్తుబోయేనే మిధిల
మా నాన్న గారపుడు "మమ సుత"
యనుచు
మనువు చేసిరి, మాన్యులక్షతలు జల్ల

అమ్మ, నాన్నకు నాడు సేమమ్ము చెప్పి
అయోధ్యామాతకు పూజలందించి
పేరుపేరునా ప్రజల కుసలమ్ములడిగి
రేవొచ్చి ముచ్చట్లు తెలుపవే శుకమా

## తాబేలు

ప్రసూన రవీంద్రన్

ఊహూ..
ఎన్ని దోసిళ్ళ పదాల్ని
ఇటువైపు రాశి పోసినా
భావాల బరువు తూగడంలేదు.

ఎన్ని పదాల్ని
ప్రస్తారణలూ, మేళవింపులూ చేసినా
మనసు పాటకి పల్లవి కుదరడంలేదు.

ఆకాశాన్ని చూసి
ఆలోచించడం నేర్చుకున్నంత ఓపిగ్గా
మేఘాన్ని చూసి
ఓదార్చడం తెలుసుకున్నంత తేలిగ్గా
భావోద్వేగాల్ని బొమ్మ గియ్యడం
తెలుసుకోలేదు.

ఈ తటాకం చెంత ఈ చిన్ని తాబేలు
అడగకుండానే నా ప్రశ్నకి
సమాధానమయింది.
లోకాన్ని నిషేధించి కాసేపు
తలుపులేసుకుని వెనక్కి తిరిగాను.
తడిసిన గోడల్ని
నిరాలోచనగా స్పృశించాను
అప్పుడొచ్చింది మత్తుగా
బహిర్గతమవుతున్న లోయల్లోంచి
**కవిత్వం పుట్టిన వాసన.**

## ముల్లు గుచ్చుకున్న గులాబి

మనోహర బోగ

ఎవరివో నీవెవరివో!
ఒళ్ళంతా ముళ్ళుగుచ్చుకుని
పిప్పి లో సారం వెతికే రాబందులకి
చిక్కిన
ఓ ఒంటరి పావురమా!

నరకకూపంలో దేవుడు కూడా జొరబడక
సాయం చేయలేదే నీకూ!
ఆడజాతి అంతా అయినవాళ్ళమై
నడుం బిగించి నీ సంకెళ్ళను తెంచగా
కలసి వస్తాం! కదలి వస్తాం!

మెరుపున మెరిసిన ఓ తారలా
నింగిలోన కురిసిన ఓ జల్లులా
ప్రణయ కోటి ప్రభవించగా
శ్రుతులు ముడిపడు గతుల
గమనగతి మారితే అది నీవా!

అల్లల్లాడే పరువం
వ్యధగా మారిన నీ జీవితం
సవరించగ
కలసి వస్తాం! కదలి వస్తాం!
కొండల కోయిలపై ఆదరించువారు లేక
ఆవేదన చెందు ఓ మల్లీ !
బాధపడకు నా చెల్లీ !

---

చర్చిలో ఫాదర్ అందర్నీ అడుగుతున్నాడు . “నువ్వు స్వర్గానికి వెడతావా ? నరకానికా ?” అని. ఒక వ్యక్తీ ఇరుపక్కలా కూర్చున్న అత్తగారూ , భార్యా స్వర్గానికి వెళతామన్నారు. ఆ వ్యక్తి ఏమీ సమాధానం చెప్పలేదు . ఫాదర్ అతన్ని అడిగాడు “స్వర్గానికీ కాక నరకానికీ కాక ఎక్కడకి వెళతావు నాయనా?” అని. అతను తన భార్య , అత్తగారినీ చూపించి “వీళ్ళు ఇక్కడనుంచి పోతే, నాకిక్కడే స్వర్గం ఫాదర్ ” అని సమాధానం చెప్పాడు .

# తెలుగు సైన్సుఫిక్షన్ కథా సాహిత్యానికి 'తెలుగు భాషా పత్రిక' చేసిన సేవ

డాక్టర్ తన్నీరు కళ్యాణ్ కుమార్ , తెనాలి (ఇండియా)

తెలుగు సాహిత్యంలో ఆంగ్లభాష ప్రభావంతో వెలుగు చూసిన నూతన ప్రక్రియ విజ్ఞానశాస్త్ర కాల్పనిక సాహిత్యం. ఈ ప్రక్రియ తెలుగు సాహిత్యంలో కొన్ని దశాబ్దాల ముందే ఉదయించినా, తన పరిధిని విస్తృతం చేసుకోవడంలో సఫలీకృతం కాలేకపోయింది. విజ్ఞానరంగంలో వచ్చిన మార్పులు సాహిత్యం మీద చూపిన ప్రభావమే విజ్ఞానశాస్త్ర కాల్పనిక సాహిత్య ఆవిర్భావానికి కారణం. ఈ సాహిత్యాన్ని ఆంగ్లంలో 'సైన్సు ఫిక్షన్' అంటారు. రచన కాలం వరకు వెలుగుచూసిన వైజ్ఞానిక అంశాలను దృష్టిలో ఉంచుకొని, వాటి ప్రాతిపదికగా భవిష్యత్తులో ఆవిష్కృతం కావడా నికి అవకాశం ఉన్న సైన్సు పరికరాలు, యంత్రాలు, పద్ధతులను అవి మానవ సమాజంపై చూపే ప్రభావాన్ని ముందుగానే ఊహిస్తూ సృజించే సాహిత్యమే విజ్ఞానశాస్త్ర కాల్పనిక సాహిత్యం.

19వ శతాబ్దంలో పాశ్చాత్య సాహిత్యంలో విజ్ఞానశాస్త్ర కాల్పనిక రచనలు విరివిగా వెలువడ్డాయి. ఎడ్గార్ అలెన్ పో, జుల్స్ వేర్న్, హెచ్.జి. వెల్స్, మేరీ షెల్లీ, ఆసిమోవ్, సి.ఆర్. క్లార్క్, నథానియేల్ హోతార్న్, ఫిట్ జేమ్స్, ఒబ్రాయన్ మొదలైన రచయితలు విజ్ఞానశాస్త్ర కాల్పనిక కథలు, నవలలు రాశారు. 1840 నాటికే అమెరికాలో ఎడ్గార్ అలెన్ పో అనే రచయిత చంద్రమండల యాత్రను, జుల్స్ వేర్న్ (1880) హెలీకాప్టర్ ను-జలాంతర్గామిని – ఖండాంతర క్షిపణిని ఊహించారు. వైజ్ఞానికశాస్త్ర ప్రాతిపదికగా వీరు చేసిన ఊహలు తరువాత కాలంలో వాస్తవ రూపాన్ని దాల్చాయి. 1939 ప్రాంతంలో ఆసిమోవ్ అనే రచయిత ఊహించిన మరమనిషి, అంతరిక్ష నౌక నేడు వాస్తవాలయ్యాయి. దీంతో రచయితల ఊహాశక్తికి గౌరవం లభించింది. పైన పేర్కొన్న రచయితల ప్రేరణతో తెలుగు రచయితలు కూడా సైన్సుఫిక్షన్ సాహిత్యాన్ని సృజించారు.

తెలుగులో విజ్ఞానశాస్త్ర కాల్పనిక తొలికథ 1927 సంవత్సరంలో వెలుగుచూసింది. 1927వ సంవత్సరం తెలంగాణప్రాంతం నుండి వెలువడే 'సుజాత' మాసపత్రికలో ప్రచురించబడిన సిరిగూరి జయరావు రాసిన '**పరమాణువులో మేజువాణి**' కథను తొలి తెలుగు సైన్సు ఫిక్షన్ కథకు చేసిన ప్రయత్నంగా పరిశోధకులు చెబుతున్నారు. ఆ తరువాత 'డిటెక్టివ్', 'చుక్కాని' తదితర పత్రికల్లో నామ మాత్రంగా సైన్స్ ఫిక్షన్ కథలు వెలువడ్డాయి. ఇట్టి సమయంలో సైన్సుఫిక్షన్ కథలకు అగ్ర తాంబూలం ఇచ్చిన పత్రిక '**తెలుగు భాషా పత్రిక**'. ఈ పత్రిక అమెరికా నుండి వెలువడిన తెలుగు పత్రిక కావడం విశేషం.

ఆంధ్రదేశంలో సైన్స్ ఫిక్షన్ కు పెద్దగా ఆదరణ లేకపోయినప్పటికీ అమెరికాలోని తెలుగువారు ఈ సాహిత్యాభివృద్ధికి విశేషకృషి చేశారు. వృత్తిరీత్యా అమెరికాలో స్థిరపడిన తెలుగువారు మాతృభాషలో పత్రికను నడపాలనే ధ్యేయంతో 'తెలుగు లాంగ్వేజ్ సొసైటీ ఆఫ్ అమెరికా' తరపున 1971వ సంవత్సరంలో తెలుగు భాషా పత్రికను ప్రారంభించారు. ఈ పత్రిక సంవత్సరానికి సంవత్సరానికి రెండు సంచికలు చొప్పున ప్రచురించబడేది. అట్లాంటాలోని ఎమరి విశ్వవిద్యాలయంలో భౌతికశాస్త్ర విభాగంలో పనిచేస్తున్న డా. పెమ్మరాజు వేణుగోపాల రావు ఈ పత్రిక సంపాదకులు. డా గవరసాన సత్యన్నారాయణ, వేలూరి వెంకటేశ్వరరావు, వేమూరి వెంకటేశ్వరరావు, కందుల సీతారామశాస్త్రి ప్రభృతులు సౌజన్యంతో ఈ పత్రిక నడిచింది. ప్రారంభంలో ఈ పత్రిక రాత ప్రతిగా వెలువడి, ఆ తరువాత మద్రాసులోని ఎం.శేషాచలం అండ్ కంపెనీ వారిచే ముద్రించబడింది.


ఈపత్రికలో విదేశాలలో నివసించే తెలుగువారే గాక, ఆంధ్రదేశంలోని తెలుగు వారు కూడా వ్యాసాలు, కథలు పంపేవారు. ఆంగ్లంలో వెలువడే వైద్య, వైజ్ఞానిక వ్యాసాలను ఈ పత్రిక తెలుగువారికి అందించేది. కేవలం వైజ్ఞానిక విషయాలే గాక, తెలుగు సాహిత్యానికి సంబంధించిన మంచి రచనలు కూడా ఇందులో వెలువడేవి. ప్రతి సంవత్సరం సైన్స్ ఫిక్షన్ కథలను పాఠకులకు ఈ పత్రిక అందించే ప్రయత్నం చేసింది. తెలుగు సాహిత్యంలో తొలిసారిగా సైన్స్ ఫిక్షన్ కథల పోటీని పెట్టిన ఘనత కూడా ఈ పత్రికదే. ఈ పత్రికలో వెలువడే వ్యాసాలను తమ పాఠకుల కోసం ఇతర పత్రికలు కూడా పునఃప్రచురించేవి. దీనిని బట్టి ఈ పత్రికలో వెలువడే వ్యాసాల ప్రామాణికత, ప్రాముఖ్యత అంచనా


For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]


వేయవచ్చు.1971 వ సంవత్సరంలో తెలుగు భాషా పత్రిక వారు నిర్వ హించిన సైన్స్ ఫిక్షన్ కథలో పోటీలలో బహుమతి పొందిన ఏకైక కథ వేమూరి వెంకటేశ్వరరావు రాసిన '**దివానా గారి జూనానా**'. తమ రాజ్యంలో స్త్రీల జననాలను ఎక్కువ చేసి దివాణంలో కులాసా చేద్దామని ఆలోచించి ఆజ్ఞలు జారీ చేసిన ఒక పిచ్చి సుల్తాను అనాలోచితమైన చర్యలకు, ఆ రాజ్య దివాను ఏవిధంగా పరిష్కార మార్గం చూపాడో ఈ కథ తెలియజేస్తుంది. సుల్తాను గారి ఆజ్ఞ ప్రకారం ప్రతి కుటుంబంలోను ఆడ, మగ లేదా ఆడ, ఆడ, మగ లేదా ఆడ, ఆడ, ఆడ, మగ లేదా ఉత్త మగ ఈ వరుసలోనే జననం ఉండాలి. ఈ ఆజ్ఞను గణితశాస్త్రం ద్వారా "**దీక్షితిబీశిరిళిదీ**" పద్ధతిలో దివాను నోదాహరణంగా వివరిస్తాడు. ఈ పద్ధతిలో జనసంఖ్య తగ్గుతుందే గానీ, స్త్రీ – పురుష జనన నిష్పత్తి మాత్రం తగ్గదు. ఈ విధానం వలన జనసంఖ్య తగ్గి దేశ శ్రేయస్సే గాక, ప్రజల ఆరోగ్యం కూడా చక్కబడుతుంది. ఒక రకంగా సుల్తాన్ పిచ్చివాడైనా అతని ఆజ్ఞ దేశ సౌభాగ్యానికే ఉపయోగపడుతుంది.

సూర్యుని చుట్టూ ప్రదక్షిణం చేసే ఒక గ్రహంలో ఉన్న నలుగురు యువతుల అవసరాలను ఒక రోబో ఏవిధంగా తీర్చిందో రామవరపు జగన్మోహనరావు రాసిన '**మరమనిషి మరో మనిషి**' అనే కథ తెలుపుతుంది. ఈ కథ 1972వ సంవత్సరం ఏప్రిల్ సంచికలో వెలువడింది. ఒక చిన్న గ్రహంలో నివసించే నలుగురు యువతులు తమ అవసరాలను గూర్చి చర్చించుకుంటుంటే వాటిని టేపు చేసి, వారి భావాలకు అనుగుణంగా రోబో వారి అవసరాలను తీరుస్తుంటుంది. ఈ నేపథ్యంలో నలుగురు యువతులు తమ తోడు కోసం ఒక పురుషుడు ఉంటే బావుంటుందని చర్చించుకుంటూ ఉంటారు. ఆ కోరికను అనుసరించి రోబో ఒక ఆటోమేటిక్ పురుషుడిని రూపొందిస్తుంది. కానీ అతనికి జీవం ఉండదు. ఇంతలో మరో రోదసీ నౌక వీరున్న గ్రహాన్ని ఢీ కొంటుంది. అందులో ఉన్న ఒక యువకుడిని యువతులు రక్షించి కాపాడతారు. అతన్ని నలుగురు యువతులు కోరుకుంటారు. ఆ యువతులను కోరికను గ్రహించిన రోబో ఆ వ్యక్తిని నాలుగు ముక్కలుగా చేసి వారికిస్తుంది. రోబోలు మాటలకు స్పందించే విషయం నేటి విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి సాధించలేకపోయినా, మాటలకు స్పందించే కంప్యూటర్లను మాత్రం ఎ.బి.సి. టెలివిజన్ సంస్థ రూపొందించింది. మరో పదేళ్ళల్లో మనం నోటితో అడిగే విషయాలకే గాక, భావ సూచనలకు కూడా కంప్యూటర్లు ప్రతి స్పందించే టెక్నాలజీ అందుబాటులోకి వచ్చి తీరుతుంది. ఇలాంటి ఊహలను ఈ కథలో రచయిత రోబోలకు ఆపాదించారు.

మెదడు నిర్మాణక్రమం మీద జరిపిన పరిశోధనలు భవిష్యత్తులో వాస్తవరూపం దాల్చడం అనే నేపథ్యంలో ఎస్.వి.ఎస్.








**AAA CHECKER**



**Airport taxi & Limo Service**

**☎ CALL (732) 486-5161; (732) 689-0161**

**WWW.AAACHECKER.COM**

**aaachecker@gmail.com**

**Pickup / drop-off to EWR, JFK and LaGuardia**

**(Telugu speaking drivers available - 10 % discount for TFAS members)**

రావు రాసిన కథ '**గుడ్ ఓల్డ్ వరల్డ్**'. ఇది 1972 సంవత్సరం అక్టోబరు సంచికలో వెలువడింది. ఈ కథలో కథా నాయకుడు మెదడు నిర్మాణక్రమం మీద పరిశోధనలు చేసి సమర్పించిన సిద్ధాంత వ్యాసంలోని అంశాలు ఇరవై సంవత్సరాల తరువాత రుజువు కావడం ఈ కథలోని ప్రధాన ఇతివృత్తం. సైన్స్ ద్వారా పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, నూతన ఆవిష్కరణల ద్వారా కొత్త ప్రపంచానికి దారి చూపే ప్రయత్నం ఈ కథ ద్వారా గ్రహించవచ్చు, ఇతర గ్రహాలలో జీవులు, వారి ఆలోచన విధానాన్ని – జీవన విధానాన్ని ఊహిస్తూ జి. రామచంద్రరావు రాసిన కథ '**నెగటివ్ గెలాక్సీ**'. ఈ కథ కూడా 1972 సంవత్సరం అక్టోబరు సంచికలో వెలువడింది. భూమి మీద ఉన్నట్లుగానే ఇతర గ్రహాలలోనూ జీవులు ఉండే అవకాశం ఉందనే ఆలోచనకు ఈ కథ బలాన్ని చేకూర్చుతుంది. సైన్సును స్వార్థానికి ఉపయోగించుకోవాలని చూసిన ఒక ప్రొఫెసర్ కు ఎదురైన చేదు అనుభవాలను విశ్వభరత్ రాసిన '**యు డెవిల్ ఐ లవ్ యూ**' అనే కథ తెలియజేస్తుంది. ఈ కథ 1972 అక్టోబరు సంచికలో వెలువడింది. సైన్స్ ను మానవ మనుగడ, అభివృద్ధికి వాడకుండా మానవ వినాశనానికి, స్వార్థానికి ఉపయోగిస్తే జరిగే అనర్థాలను ఈ కథ వివరిస్తుంది.

మానవ శరీరంపై ఇన్సులిన్ ప్రభావం – నివారణ, దీని వలన శరీరానికి జరిగే అనర్థం, ఇన్సులిన్ మందు కనుగొనడం లాంటి విషయాలను పాలడుగు రామచంద్రరావు '**ఇన్సులిన్**' కథలో తెలియజేశారు. ఇన్సులిన్ చరిత్రకు ఇది కథా రూపం. ఈ కథ 1972 అక్టోబరు సంచికలో వెలువడింది. భార్యభర్తలతో ఉండే రేసస్ పాజిటివ్, నెగటివ్ కారణంగా వారికి జన్మించే పిల్లలపైన కలిగే దుష్ప్రభావాన్ని గూర్చి యస్.ఆర్. వంగ రాసిన '**రేసస్ ఇన్ కంపాటబిలిటీ**' అనే కథ తెలియజేస్తుంది. ఈ కథ కూడా 1972 అక్టోబరు సంచికలోనే వెలువడింది. విశ్వంలో అతి చిన్నదైన భూగ్రహం మీద నివసించే ప్రజలు, భూభాగాల కోసం యుద్ధం చేసుకుంటూ, తమ అమూల్యమైన సమయాన్ని- శ్రమను – డబ్బును వెచ్చిస్తూ, పేదరికాన్ని కొని తెచ్చుకుమంటున్న వైనాన్ని గూర్చి మొహమ్మద్ ఫిరోజమా రాసిన '**సూక్ష్మ జీవులు**' అనే కథ తెలుపుతుంది. ఈ కథ 1973 ఏప్రిల్ సంచికలో వెలువడ్డాయి. అంతరిక్షంలో మిగిలిన గ్రహాల కంటే స్వల్పమైన భూగ్రహంపై నివసించే ప్రజలు చిన్న భూభాగాల కోసం యుద్ధాలు చేసుకోవడం, సరిహద్దుల రక్షణ కోసం – ఆత్మ రక్షణ కోసం ఆయుధాలకై కోట్ల రూపాయిలు వెచ్చిస్తూ, ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని బరోజ్ గ్రహవాసి జా, భూగ్రహవాసి రాఘవ్ కి ప్రబోధిస్తాడు. కోటానుకోట్ల సంవత్సరాల నుండి ఉన్న అంతరిక్షం వయస్సుతో పోల్చితే మానవ జీవితం చిన్నదని, అలాంటి జీవితాన్ని ఆనందంగా అనుభవించాల్సిన మానవులు స్వార్థంతో ఒకరితో


**Simhadri M Gupta MD**

**Board Certified in Neurology since 1998**

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820

81 Veronica Avenue, suite 201
Somerset, NJ

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations

మరొకరు యుద్ధాలు చేసుకుంటూ, ప్రాణాలను కోల్పోతున్నారనే ఆవేదనను ఈ కథ వ్యక్తం చేస్తుంది.

మానవ మనస్సులో జరిగే వివిధ సంఘర్షణలు, ఆలోచనలు కలలు కనడానికి ఏవిధంగా దోహదం చేస్తాయో వైజ్ఞానిక నేపథ్యంతో వేమూరి వెంకటేశ్వరరావు రాసిన కథ '**బ్రహ్మాండం బద్దలయింది**'. ఈ కథ 1973 సంవత్సరం అక్టోబరు సంచికలో వెలువడింది. మనోశక్తి ద్వారా వ్యాధిగ్రస్తులకి స్వస్థత చేకూర్చవచ్చునని, భవిష్యత్కాలాన్ని దర్శించవచ్చునని, ఈ శక్తితో వార్తలను ప్రసారం చేయాలంటే భాషతో ప్రమేయం లేదని పరలోక వాసుల మన:శక్తిని గూర్చి తెలియజేయడం ఈ కథలోని ప్రధాన నేపథ్యం. రాబోయే 33వ శతాబ్దంలోని మానవులు 1980 సంవత్సరంలోని మానవ సమాజానికి టైమ్ క్యాప్సూల్ ద్వారా మానవ మనుగడ కోసం పంపిన సందేశమే గుజ్జారి రామచంద్రరావు రాసిన '**టైమ్ క్యాప్సూల్**' కథ. ఈ కథ 1974 ఏప్రిల్ సంచికలో వెలువడింది. వాతావరణ కాలుష్య నివారణకు మార్గాలను వైజ్ఞానిక నేపథ్యంతో ఈ కథ తెలియజేస్తుంది. ఇంధన మనరులు మితిమీరి వాడటం, పారిశ్రామికీకరణ, రసాయనిక ఎరువులు విచక్షణారహితంగా ఉపయోగించడం వల్ల భవిష్యత్తులో మానవజీవితం ప్రశ్నార్థకమవుతుందని ఈ కథ హెచ్చరిస్తుంది.

తెలుగులో శాస్త్రీయ రచనలు పెంపొందించాలనీ, తెలుగునాట విజ్ఞాన చంద్రికలు వెలువరించాలనే సదాశయంతో ప్రారంభించబడిన తెలుగు భాషా పత్రిక చక్కటి వైజ్ఞానిక వ్యాసాలను, సైన్స్ ఫిక్షన్ కథల పోటీలను నిర్వహించినప్పటికీ తగిన ప్రోత్సాహం లేని కారణంగా వీరి ఆశయం ఫలించలేదు. సైన్స్ ఫిక్షన్ కథల పోటీ ప్రకటనలను భారతి లాంటి ప్రజాదరణ కలిగిన సాహిత్య పత్రికలలో ప్రకటించినప్పటికీ ఆశించిన సంఖ్యలో సైన్స్ ఫిక్షన్ కథలు రాలేదు. అంతేగాక అనేక సైన్స్ పత్రికల వలె ఈ పత్రిక కూడా మధ్యలోనే ఆగిపోయింది. 1975 తరువాత ఈ పత్రిక వెలువడలేదు. ఈ పత్రిక తక్కువ కాలం వెలువడినప్పటికీ సైన్స్ ఫిక్షన్ సాహిత్యానికి చేసిన కృషి శ్లాఘనీయం.

తెలుగు భాషా పత్రిక కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే నడిచిన తెలుగు సైన్సుఫిక్షన్ కథా సాహిత్యానికి చేసిన సేవ మాత్రం అపారం. నాటికి – నేటికి తెలుగు గడ్డపై నుండి వెలువడే తెలుగు పత్రికలు సైన్సుఫిక్షన్ కథా సాహిత్యానికి పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. అలాంటిది 1970 ప్రాంతంలో అందులోను అమెరికా నుండి వెలువడిన తెలుగుభాషా పత్రిక ఈ సరికొత్త సాహిత్యాన్ని ఆదరించడం ముదావహం. ఈ పత్రికలో వెలువడిన కథలు ఆ తరువాత కాలంలో వెలుగు చూసిన సైన్సుఫిక్షన్ కథలకు మార్గదర్శకాలు అయ్యాయి. ఎందరో రచయితలకు స్ఫూర్తిని కలిగించాయి. అంతరిక్షం-రోబోలు-బ్రెయిన్ ట్రాన్స్ ప్లాంట్-భవిష్యత్తులో మానవ జీవితం తదితర అంశాల నేపథ్యంతో అనేక సైన్సుఫిక్షన్ కథలు వెలువడటానికి, రచయితలకు సరికొత్త ఊహలు కలిగించడానికి ఈ పత్రికలో వెలువడిన కథలు ఎంతగానో దోహదం చేశాయి.

సైన్సుఫిక్షన్ సాహిత్యం యొక్క ఆవశ్యకత భారతీయ సమాజానికి చాలా వుంది. విజ్ఞానశాస్త్ర అభివృద్ధితో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారుతున్న ఈ శతాబ్దంలో విజ్ఞానశాస్త్ర మూలాలను సామాన్య ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఈ సాహిత్యం ప్రస్తుతం మానవజాతి ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, ఈ సమస్యలు భవిష్యత్తులో ఏవిధంగా తీవ్రతరం కావడానికి అవకాశం ఉందో విశదీకరిస్తూ ఆయా సమస్యల పట్ల పాఠకలోకానికి అవగాహన కలిస్తుంది. ఇలాంటి సాహిత్యాన్ని తెలుగు పాఠకులకు అందించే ప్రయత్నం తెలుగు భాషా పత్రిక చేయడం అభినందనీయం. ఈ పత్రికను నిబద్ధత నడిపిన అమెరికా తెలుగు సంపాదకులు - రచయితలు చిరస్మరణీయులు.


Matrimonial

Female 23 years, 5'8'', B.Tech,. Civil, Senior Engineer, Hyderabad Metro Project, L&T. Future Plan - M.B.A/M.S in USA. Gotram – Lohitasya, Interests - Painting and Movies. Contact - apdm65@gmail.com





# Bayshore Ophthalmology, LLC



**SUREKHA COLLUR, MD FRCS**
*Board certified Ophthalmologist*
**Fellowship trained in Glaucoma**
NJ Top Docs
New Jersey's Total Healthcare Resource



**MEGGAN C. HEINZ , OD**
*Doctor of Optometry*
**Lic#27OA00597902**
**OM#27OM00040802**

**CATARACT ▪ GLAUCOMA ▪ EYELIDS ▪ PRK ▪ MULTIFOCAL LENS IMPLANTS**
**Femtosecond Laser Assisted Cataract Surgery**

## Visit Our Onsite Optical Shop

**Evening Hours and Saturdays**
*YOU CAN MAKE APPINTMENTS VIA OUR WEBSITE*
www.bayshoreophthalmology.com

| | | |
|---|---|---|
| We Offer CareCredit Low Monthly Payment Plans | *719 North Beers Street • Holmdel*<br>**732 264 6464** | Like us on Facebook |

## భవిష్యత్తు

పంతుల నారాయణ రావు

అది 2035వ సంవత్సరం. కిరణ్ 'నవ్యజ్యోతి' అనే సాఫ్ట్ వేర్ సంస్థకి యజమాని. అతని సరిక్రొత్త విధానాల వలన ఈ సంస్థ ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించి, ఏటా ఎనలేని లాభాలని అతనికి సంపాదించి పెడుతున్నది. వీరు తయారు చేసే సాఫ్ట్ వేర్ వలన మేధస్సు విపరీతంగా పెరుగుతుంది. వివిధ రంగాలలో ఉన్నవారు ఈ సాధనాలని వాడి ఎన్నో రకాల ప్రయోజనాలని పొంది, ఖచ్చితంగా పనిచేస్తుందని కితాబులిచ్చారు. అంతే కాదు, మీకు కావలసిన విధంగా కూడా ఈ గాబ్యూళ్ళ లోనున్న సాఫ్ట్ వేర్ ని రూపొందించ గలరు కూడా!

"బ్రేక్-ఫాస్ట్, సర్!" అతి సౌందర్యవతి అయిన అమ్మాయొకతి అన్నీ అమర్చి ఉన్న చక్కటి ప్లేట్ తో గదిలోనికి వచ్చింది.

"ఏం? తలుపు తట్టి, లోనికి రావాలని ఒకసారి చెప్పేనుగా?" కిరణ్ చికాకు పడ్డాడు.

"సారీ, సర్"

"ఏమిటి, ఆంగ్లములో జవాబు చెబుతున్నావు? తెలుగు రాదా? ఇంతకీ నీ పేరేమిటి?

"నేను, వినతని! తెలుగు బాగా వచ్చును సర్, కానీ. . ." వినత నసిగింది.

"ఏమయింది, చెప్పు?"

"తెలుగు నిఘంటువంతా నాలో ఉన్నా, ఆధునిక పదాలకి, మరికొన్ని అత్యంత వాడుకలో ఉన్న పదాలకీ తెలుగులోకి తర్జుమా కష్టమైపోతున్నాది, సర్!"

"మళ్ళీ మళ్ళీ ఆ 'సర్' ఏమిటి? యజమానీ అనో అయ్యా అనో పిలవలేవా?"

"అబ్బ, ఎంత సరియైన పదాన్ని అందించేరు, యజమానీ! థేంక్స్!"

"మళ్ళీ అదేమిటది! కృతజ్ఞతలనో, అభినందనలనో అనలేవా? ఈ మారు ఇలాంటి తప్పులు చేస్తే ఊరుకునేది లేదు, మరొక అమ్మాయిని పంపమని మీరు ఉద్యోగాలు పెలగపెట్టే ... అదే ... ఆ 'సంపత్ రొబో' సంస్థ యజమానికి ఫిర్యాదు చేస్తాను, తెలిసిందా?" అన్న కిరణ్ మాటలకి భయపడ్డట్టు "అంత పని చేయకండి, యజమానీ! నాకిచ్చే 'పెర్క్స్' కోసేస్తారు" అంది వినత. "అబ్బ, వినలేక చస్తున్నాను!' పెర్క్స్' ... అంటే ..."

'పెర్క్స్' అన్న ఆంగ్ల పదానికి తెలుగులో ప్రత్యామ్నాయ పదాన్ని వెతుక్కుంటున్న కిరణ్ని చూసి వినత కిసుక్కుమని నవ్వింది. అలా నవ్వుతూ ఉన్న ఆమెను చూసే వారికెవరికైనా ఆమె 'రోబో' అన్న అలోచనే రాదు. చక్కటి పలువరస తళుక్కుమని మెరిసి పోతూ, చిన్న సొట్ట పడి శోభతో వెలిగిపోతూ, నయనానందకరంగా సోయగాలు పోతున్న ఆమెను "ఎందుకు నవ్వుతున్నావు?" అని అడిగాడు.

"మీ అవస్థని చూసి. . . అయినా తప్పు మీది కానప్పుడు, మీరు మాత్రం ఏం చేస్తారు లెండి!మాకు వచ్చిన భాషలు ఎన్నో! ఎక్కడ ఏ భాష మాట్లాడాలో ఆ భాషలోనే మాట్లాడుతాం, ఇంకో భాష పదాల కల్తీ అన్నది చాలా తక్కువ మోతాదులో. మరి మీ మనుష్యులో? వారినని ఏం లాభం లెండి? మీ భాషకున్న లోపం అది!"

కిరణ్ కి చర్రుమని అంతెత్తు కోపం వచ్చింది. తెలుగు భాషని ఎవరేనా తిడితే అతను ఉరుకోడు. ఏకవచనంలో సంభోదించి, ఆమెనే అన్నాడు

"ఏమన్నావే? మా భాషకున్న లోపమా? అయినా మా భాష గురించి నీకేం తెలుసునే?"

"మీకంటే నాకే బాగా తెలుసులెండి! . . . భాష పుట్టుక మొదలు మొత్తం చరిత్ర అంతా! . . ."

ఆమె రోబో అని, ఆమెకున్న విజ్ఞానం ముందు తనకు తెలిసినది దిగదుడుపే అని కిరణ్ గ్రహించి, నోరు విప్పబోయి, తమాయించుకున్నాడు.

వినత ఇంకా చెబుతున్నాది. "మీ భాషలో నూతన పదాలకి కొరత బాగా ఉంది. చాలా క్రొత్త పదాలు సృష్టించినా వాటికి జనాదరణ లేదు. ఆంగ్లం దరిదాపు మీ భాషలో ఇప్పుడు మూడోవంతయిపోయింది. ఇంక మీ భాషని ఎవరు, ఎలా రక్షించగలరో తెలియదు. రక్షించగలిగేవారుఉన్నా, మీలాంటి వారు

బహు కొద్ది మంది మాత్రమే. ఏం చేయగలరు?" ఇలా అనేసి తన ఇతర పనులు చేసుకొనడానికి వెళ్ళిపోయింది.

ఆమె మాటలకి కిరణ్ మతి పోయింది. 'నిజమే! ఎంత చేసినా, అది సరిపోదు ... మరెలా?' ఎంతసేపు ఆలోచించినా దారి తెన్ను కానరాక, ఆ ఆలోచనలకి స్వస్తి పలికి తన మిగతా పనులు మొదలు పెట్టేడు.

తన పనులు పూర్తయిన తరువాత, వినతని పిలిచేడు. "నేను బయటకి వెళ్తున్నాను. నువ్వు ఇంకో పదినిముషాలలో వెళ్ళిపోతావని తెలుసును. నీ తరువాత, మధ్యాహ్నపు కార్యక్రమాలకి వచ్చే అమ్మాయికి ఇంటి 'డిజిటల్ కీ కోడ్' పంపడం మాత్రం మరవొద్దు!"

"మాకు నియంత్రించిన పనులను వరుసక్రమంలో పూర్తి చేస్తాము. మరుపనేది అసలుండదు. భయపడకండి! . . .మీకు నా అభివందనములు" అని శలవు తీసుకుంది.

వెను వెంటనే తను వెళ్ళబోయే ప్రదేశపు వివరాలతో ఇంటి పై అంతస్థు మీద ఉన్న తన అత్యాధునిక కారుని, చేతి మీద నున్న'డూ-ఇట్-నౌ' తో పంపి సిద్ధం చేసేడు. అలా కారు దగ్గరకి వెళ్తున్న కిరణ్ మనస్సులో మటుకు తను వాడుతున్న అనేక ఆంగ్ల పదాలు గుర్తుకొచ్చి 'అయ్యో! తెలుగు భాషలో మన సాంకేతిక పరిజ్ఞానంకి సరిపడే పదజాలం చాలా మట్టుకు ఇప్పుడు ఉన్నా ఎవరూ వాటిని తెలుసుకొని గుర్తు పెట్టుకొనడం, వాడటం అలవాటు చేసుకొనలేదే' అన్న వ్యధ తొలిచి వేసింది.

'రోబోలని, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ని అమితంగా వృద్ధి పరచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, దేశమేమిటి మొత్తం ప్రపంచంలోనే మకుటంలేని రారాజులా వెలుగొందుతోంది. దానితో రాష్ట్రానికి విపరీతమైన సంపద కూడా కొట్టుకొచ్చింది. పేదవారు అసలు మచ్చుకు కూడా కనబడరు. అధోగతి పట్టినది భాషకి మాత్రమే! ప్రభుత్వం భాషాభివృద్ధి కోసం కోట్లకొద్దీ డబ్బు ఖర్చు చేస్తుంది. కాని ఏం లాభం? ప్రజలలో ఉండాలి మార్పు. కష్టమైనా గుర్తుంచుకొని సరియైన పదాలని వాడాలి ... అంతెందుకు, కొన్నిరోబోలకు కూడా తెలియదు, కొంత నూతన పదజాలం గురించి ... వాటిలో ఉన్న పాత సాఫ్ట్-వేర్ వలన. కారెక్కిన తరువాత, కిరణ్ ని సరిగ్గా కూర్చోపెట్టిన కారు, దానంతటదే జయ్యిమని ముందుకు దూసుకుపోయింది. చుట్టూ ఉధృతమైన గాలి తరంగాలు తాత్కాలికంగా సృష్టించుకొని, వాటి సాయంతో, రహదారి మీదకు దిగింది. అక్కడ నుంచి కిరణ్ వెళ్ళవలసి ప్రదేశం



రెండొందల మైళ్ళ దూరం. అయినా, లెక్కేముంది? కిరణ్ తన పని తను చేసుకుంటుండగానే, రహదారి మీదే గాలి ఊపుతో ఓ అడుగు ఎత్తులో ఎగురుతూ, అతి వేగంతో గమ్యస్థానాన్ని కారు చేరింది. కారు ఇంధనంగా వాడేది హైడ్రోజన్. వదిలేది నీరు. అందువలన వాతావరణ కాలుష్యమనే మాటే లేదు. కిరణ్ ఈ మధ్యనే ఓ విదేశీ య 'క్లోనింగ్' సంస్థ సహకారంతో కృత్రిమ మానవ శరీర భాగాలను తయారుచేసే వైజ్ఞానిక పరికరాలని సమకూర్చుకున్నాడు. ఇప్పు డు ఆ పరికరాలని సరిగ్గా అమరుస్తున్న చోటుకి వచ్చాడు.

అన్నీ అనుకున్నట్టు జరిగితే, మానవ శరీరంలో అన్ని అవయాలనీ ఈ కృత్రిమ అవయవాలు సరి చేయగలవు, పూర్తిగా వాటి స్థానం ఆక్రమించగలవు కూడా! వైజ్ఞానికంగా కూడా వృద్ధా ప్యాన్ని దూరం చేసే ఔషధాలు రావడంతో, మనిషికి చావనేదే ఇక ఉండదేమో?

ఈ పని అయిన తరువాత కిరణ్ కి పెద్ద పని శ్రీహరికోటలో ఉంది. అంగారక గ్రహానికి పంపించబోతున్న రెండు రోబోలకి కిరణ్ సంస్థ అయిన 'నవ్యజ్యోతి' వారి సాఫ్టవేర్ పెడుతున్నారు. అలా పెట్టిన తర్వాత చాలా రకాల పరీక్షలలో రోబో లు సమంగా పనిచేయాలి. ఇవన్నీ పరీక్షలు చేస్తూ శ్రీహరికోట నిపుణులతో బాటు 'నవ్యజ్యోతి ' ఇంజనీర్లు కూడా పది రోజుల నుంచి పనిచేస్తున్నారు. ఈ రోజు కిరణ్ వెళ్ళి వారి పనులను పర్యవేక్షణ చేయాలి.

కాని కిరణ్ కి ఇక ఆ రోజుకి పని చేయాలని లేదు. ముఖ్యంగా డ్రైవింగ్. శ్రీహరికోటకి వెళ్ళక తప్పదు. తనతో ఇక్కడికి వచ్చిన రోబో (అమ్మా యిని) ని తోడు గా తీసుకొని వెళితే? అన్న ఆలోచన కిరణ్ కి వచ్చింది. ఇక మనస్సు ఉండబట్టలేదు. ఖర్చు బోలెడంత! అయి నా అంతులేని డబ్బు, శ్రీహరికోట కేంద్రం వారు ఈ ఆస్ట్రో రోబోల పని వలన కిరణ్ కి ఇస్తారు. ఈ ఖర్చెంతపాటి? అయినా ఇలా ఓ రోబో యువతిని వెంట తీసుకుని వెళితే, అదెంత ఘరానాగానో ఉంటుంది కదా. తనకీ కాలక్షేపం. తనకి బాగా తెలిసిన శాస్త్రవేత్త రాఘువ కూడా ఉన్నారక్కడ. ఆయన పని అంతా అంగారక గ్రహం లో రోబోలు చేయబోయే కొన్ని వైజ్ఞానిక ప్రయోగాలు గురించి. 'నవ్యజ్యోతి' వారు వ్రాస్తున్న కొంత సాఫ్ట్ వేర్' (శాస్త్రీయ) కి అనుసంధానం ఆయన!

ప్లుటోనియంకి అక్కడ కొదవ లేదని తెలిసిన తరువాత, అమెరికా, రష్యా, చైనా, భారత దేశాల మధ్య ఈ గ్రహాన్ని ఎంత వీలయితే అంత ఆక్రమించడానికి పథకాలు మొదలయాయి.

"నీ రోబోలు ఎంత లోతులో ఉన్న ఖనిజాలని కనుక్కోగలవు?" అని రాఘువ అడిగేరు.

"ఇంకే దేశమూ కనుక్కోలేనంత లోతులోకి మా రోబోలు చూడగలవు. అదే మన ఆంధ్ర దేశపు తడాఖా!" అని కిరణ్ బీరాలు పోయాడు.

"అయితే ఇంకేం, మీ వాళ్ళకి సాఫ్ట్ వేర్ పని బాగానే ఉందన్న మాట! ఓ రెండు రోజుల పాటుంటావా? బాగానే సన్నద్ధ మయి వచ్చినట్లున్నావే" అని ప్రక్కనే వున్న రోబోని చూసి అన్నారు, రాఘువ్.

"అదేం లేదు, నా పని తక్కువే! సాయంత్రమే వెళ్ళి పోతున్నాను. మరి మీ పనెలా నడుస్తున్నాది?" అని తిరుగు ప్రశ్న కిరణ్ వేసేడు.

"మేం చేస్తున్నదీ అంత తక్కువేమీ కాదులే! అంగారకుని మీద ఉన్న వాతావరణాన్ని కూలంకూషంగా పరిశీలించడం, తక్కు వైన వాటిని ఎలా సమృద్ధి పర్చాలో తెలియచెప్పడం, అంతే కాదు, అక్కడ నుంచి విశ్వాన్ని అవలోకించి, మనకి తెలియనివేమైనా తెలుస్తాయేమోనని బాగా పరికించడం, మొదలయినవి! ఇవన్నీ చేస్తే, మాకిచ్చే పారితోషికం నీకిచ్చే దానిలో వెయ్యో వంతు కూడా ఉండదేమోలే. లేకపోతే నీలానే నేను కూడా ఉండగలిసే వాడినే మో" అన్నారు, రాఘువ్ – రోబో కేసి చూస్తూ. "అదేమీ కాదు లెండి, మీరు నా తరహా మనిషి కారు, అంతే ..."

***

రాజకీయ పక్షాలు లేని వ్యవస్థకి దరిదాపు అందరూ చేరుకున్నారు. విభిన్న రంగాలనుంచి ప్రముఖులను ప్రజలు ఎన్నుకుంటారు. వీరు ఓ ఉద్యోగానికి అర్హుడైన వారిని విభిన్న సమావేశములలో సంభాషణలు, మౌఖిక పరీక్షలు, ఇతర కఠినాతి కఠిన కార్యక్రమ ములలో ఉత్తీర్ణులయిన వ్యక్తిని ముఖ్య మంత్రిగా చేస్తారు. ఆ వ్యక్తి మంత్రి వర్గాన్ని వివిధ మార్గాలు అవలంబించి ఏర్పరచుకుంటారు. అలా ఈ మధ్యనే వచ్చిన నూతన ముఖ్య మంత్రి శ్రీమతి లేఖిని. ఆమె సమాజం మీద ప్రకటిస్తున్న నూతన

ఆంక్ష ఒకటి కిరణ్ ని ఆకట్టుకుంది. "... సమాజంలో మన భాషని కల్తీ లేకుండా వాడే వారు తక్కువైపోతున్నారు. కల్తీ అరికట్టడానికి చేసిన ఏ రకమైన ప్రయత్నములూ ఫలించడం లేదు. మన భాష రూపుమాసి పోకుండా ఉండాలంటే తీవ్ర చర్యలు తీసుకోవలసిన తరుణం ఆసన్న మయిందని మన మంత్రి మండలి నిర్ణయించింది. మన నవ సమాజంలో బయట ఎక్కడ ఏది జరిగినా అది నమోదవుతుంది కనుక ఇంకొక భాష పదాలని మన భాషలో కలిపేసి వాడేవారి మీద వివిధ రకాల జరిమానాలు ఇక ముందు ఉంటాయి." కిరణ్ ని ఈ వార్త అమితానందంలో పడేసింది ఇంక కల్తీలేని తెలుగు వినచ్చు – చదవొచ్చు కదాని.

**అందరూ ఒకేలా ఉండరు**

ప్రమీల చిన్నమ్మగారి (ఇండియా)

ఫోన్ రింగ్ అయింది."హల్లో సాగర్ మాట్లాడుతున్నాను" అనగానే అవతలినుండి "నేను రాహుల్ ఫాదర్ రాజారామ్ మాట్లాడుతు న్నాను అబ్బాయి అమెరికా నుండి వచ్చాడు. రేపు సరిగ్గా పది గంటలకు సారికను చూసుకునేందుకు వస్తున్నాము" అని ఇన్ఫ ర్మేషన్ ఇచ్చాడు రాజారామ్. "అలాగే మేము వెయిట్ చేస్తాము" చెప్పాడు సారిక తండ్రి సాగర్. భార్యను కేకేసాడు. "సమంతా రేపు పది గంటలకు రాహుల్ వాళ్ళు వస్తున్నారు. ఇంట్లోకి ఏమైనా కావాలా?" సమంత కూడా హుషారుగా "ఏమి అవసరము లేదు. అన్నీ వున్నాయి. ముందు అనుకున్నదేగా అన్నీ సిద్ధం చేసు కున్నా?" అని పెళ్లి చూపుల విషయం సారికకు చెప్పింది. సాగర్ సమంతలకు ఒక అబ్బాయి, ఒకమ్మాయి. అబ్బాయి అమెరికా లో ఎం.ఎస్. చేసి అక్కడే ఉద్యోగం చేస్తున్నాడు, అమ్మాయి సారిక ఇంజనీరింగ్ చేసి ఎం.ఎస్. చేసేందుకు స్టేట్స్ వెళతానంటే సాగర్ సమంతలు ఒప్పుకోలేదు. 'పెళ్లి చేసి పంపితే మిగతా విషయాలు అల్లుడు చూసుకుంటాడు' అని సారిక ఎంత గోల పెట్టినా వాళ్ళు వినలేదు. స్టూడెంటుగా పంపితే అమ్మాయి ఏమి కష్ట పడుతుందో అని వారి భయం. సారిక అన్న సందీప్ కూడా వారికి వంతపాడాడు. ఇక సారిక చేసేది ఏమిలేక మౌనంగా ఉండిపోయింది.

సాగర్ ఫ్యామిలీకి మంచిపేరు ఉంది. సారిక చాలా అందం గావుంటుంది. సాగర్ ఫ్యామిలీ తెలిసిన కొందరు సారికను పెళ్లి చేసుకునేందుకు ఇష్టపడినా, సాగర్ కు కొన్ని విషయాలు నచ్చ లేదు, మరికొందరు సాగర్ ని అడిగేందుకే వెనుకాడారు.

ఎలాగైతేనేమి ఇప్పుడు రాజారామ్ వాళ్ళ సంబంధం అందరికి నచ్చింది. రాజారామ్ కు ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి. పెద్ద అబ్బాయికి అమ్మాయికి మ్యారేజ్ అయింది. రాహుల్ చిన్నవాడు. యు.ఎస్. లో ఎం.ఎస్. చేసి మంచి జాబ్ చేస్తున్నాడు. రాజారామ్ వాళ్ళది మంచి ఎడ్యుకేటెడ్ ఫ్యామిలీ. అబ్బాయి తండ్రి రాజారామ్ తల్లి రమణి, రమణి చెల్లెలు, రాజా రామ్ కూతురు, కోడలు, అందరూ వచ్చి సారికను చూసి వెళ్ళా రు. సాగర్ రాజారామ్ తో, సమంత రమణి తో "సారిక కు పది లక్షలు పెడదామనుకున్నాము, పదిలక్షలలో బంగారం, పెళ్లి బట్టలు, ఖర్చులు అన్నీ అందులోనే. బంగారం, బట్టలు తక్కువ పెట్టి పెళ్ళి సింపుల్ గా లేదా రిజిస్టర్ మ్యారేజ్ చేసి కాష్ ఎక్కువ ఇవ్వమన్నా ఇస్తాము, కానీ పదిలక్షల కంటే ఏమి ఎక్కువ ఇవ్వ ము", అని క్లియర్ గా చెప్పారు. అందుకు రాజారామ్ ఫ్యామిలీ సంతోషపడి అమ్మాయి ఫోటో తీసుకొని రాహుల్ ఫోటో ఇచ్చి వెళ్లారు.

రెండు రోజుల తరువాత "సారిక ఫోటో రాహుల్ కు పంపా ము, రాహుల్ కు అమ్మాయిన ఫోటో నచ్చింది మాకు అందరికి సారిక నచ్చింది. అబ్బాయి సారిక సంబంధమే చూడండి అని వేరే ఎవరిని చూడకండి అని చెప్పినాడు. ఇలా ఎందుకు చెబుతున్నా ము అంటే అబ్బాయి త్వరలోనే వస్తున్నాడు. మూడు వారాలు మాత్రమే వుంటాడు. పెళ్లి రెండు వారాల్లోగా చెయ్యాలి. మీరుకూడా అంత తొందరలో పెళ్లి అంటే హడావిడి అవుతుంది అని ముందే చెబుతున్నాము. మీరు పెళ్లి ప్రయత్నములో ఉండండి" అని రాజారామ్ తెలిపాడు. దానికి సాగర్ మళ్ళీ ఒకసారి కట్నం గురించి వివరంగా చెప్పాడు. రాజారామ్ "చెప్పారు కదండీ మాకు డబ్బులే ముఖ్యమయితే చాలా సంబందాలు వస్తున్నవి, కాని మాకూ, రాహుల్ కు (ఫోటో) నచ్చింది. పెళ్లి కూడా తొందరగా చేయవలసి

వస్తుందని ఇంత క్లియర్ గా చెబుతున్నాము" అంటూ రాజారామ్ ఇంకా "అబ్బాయికి గ్రీన్ కార్డు వస్తే అమ్మాయిని స్టేట్స్ తీసు కెళ్ళడం చాలా లేట్ అవుతుందని, మాకు అమ్మాయి నచ్చిందని ఇంత తొందర చేస్తున్నాము" అన్నాడు. సాగర్ విషయమంతా సమంతతో చెప్పి "మిగతా విషయాలు తొందరగా తెమిలేలా ఉండమన్నాడు. ఇదిగో ఇప్పుడు ఈ ఫోన్. "అబ్బాయి వచ్చాడు" అని సరిగ్గా పదిగంటలకు రాహుల్ ఫ్యామిలీ అంతా వచ్చారు. రాహుల్ కు సారిక ఫోటోలో కంటే బాగున్నదనిపించింది. రాహుల్ సాగర్ తో "సారిక తో ఒక పది నిముషాలు మాట్లాడాలి" అని రిక్వెస్ట్ చేశాడు. సాగర్ సారికకు విషయం చెప్పి వాళ్ళు ఇద్దరు మాట్లాడుకునే వీలు కల్పించాడు.

ఓ పదిహేను నిముషాలు గడిచాక రాహుల్ హుషారుగా వచ్చాడు. రాజారామ్ మళ్ళీ" అబ్బాయి మూడు వారాలు మాత్రమే వుంటాడు" మేము ఇంటికెళ్ళి ఫోన్ చేస్తాం. ముహుర్తాలు ఎప్పుడు పెట్టుకునేది" అన్నాడు.సాగర్ మళ్ళీ తలాడించాడు. రాహుల్" "సీ యు సూన్" అంటూ హ్యాపీగా వెళ్లి పోయాడు.

వాళ్ళు వెళ్ళగానే సమాంత సారికతో "రాహుల్" ఏమి మాట్లాడాడు?"అని ఎంక్వయిరీ మొదలు పెట్టింది." సారిక "పెద్దగా ఏమి మాట్లాడలేదు ,మీకు నేను నచ్చానా? ఇంత తొందరగా మ్యారేజ్ చేసుకుని అమెరికా రావడం మీకు ఇబ్బంది ఏమి లేదు కదా? నాకు గ్రీన్ కార్డు వస్తే తరువాత చాలా లేట్ అవుతుంది అని చాలా మంచిగా మాట్లాడాడు" అంది. తను ఓ.కే. చెప్పానని చెప్పింది.

ఇక ఫోన్ కోసం వెయిటింగ్. కాసేపటికి ఫోన్ "రాహుల్ కి సారిక నచ్చింది. సాయంకాలం ఐదు గంటలకు మంచి ముహూర్తం వుంది. నిశ్చయ తాంబులాలు పుచ్చుకుందాం. మీకు కావలసిన వాళ్ళను పిలుచుకోండి, చాలా సింపుల్ గా చేసుకుందాం" అని రాజారామ్. సాగర్ "అలాగే" అనగానే "మీకు కావలసినవాళ్ళను పిలుచుకోండి కాని చాలాసింపుల్ గా చెయ్యాలి. సరిగ్గా ఐదు గంటలకు వచ్చేయండి" అని ఫోన్ పెట్టేశాడు రాజారామ్.

సమంత కంగారు పడిపోయింది. తొందరగా అన్నారుకాని మరీ ఇంత తొందర అనుకోలేదామె. ఎవరెవరిని పిలవాలో సమంతకు చెప్పి సాగర్ ఓ అరగంటలో వస్తానని బయటకెళ్ళాడు. సమంత, సాగర్ సిస్టర్ "శాంతి" కి, తన అక్క రాగిణికి ఫోన్ చేసి విషయం చెప్పి తొందరగా బయలుదేరి వచ్చేయమని చెప్పింది. అంత వరకు ఎవరికీ ఏమి చెప్పలేదు. వాళ్ళు సంతోషపడి "ఇప్పు డే బయలుదేరుతున్నాము, నీకు ఏమైనా అవసరం ఉంటుంది కదా" అని ఫోన్ పెట్టేసారు. సమంత గబగబా అన్ని సర్దుకోవడంలో పడిపోయింది.

మళ్ళి ఫోన్ "ఈ హడావడి లో ఎవరి ఫోన్ అనుకుంటూ ఫోన్ రిసీవ్ చేసుకుంది "మీరు ఐదు గంటలదాకా వెయిట్ చేయం డి అప్పుడు చెపుతాము" అని రాహుల్ అమ్మ రమణి చల్లగా చెప్పింది. సమంత షాక్ అయింది. కంగారుగా "ఐదు గంటలకు మంచి ముహూర్తం ఉంది మీవాళ్ళను పిలుచుకోండి. సరిగ్గా ఐదు గంటలకు వచ్చేయండి అని రాజారామ్ గారు చెప్పారు" అంటూ నసిగింది. ఆవిడ కాస్త చిరాగ్గా " నేను చెబుతున్నాను కదండీ ఐదు గంటలకు చెబుతామని" రెట్టించింది రమణి. చెప్పొద్దూ సమంతకు చాలా కోపం వచ్చింది. వీళ్ళేదో వేరే ప్లాన్ మీద ఉన్నారనిపించింది. ఆమె

"ఐదు గంటలదాకా ఎందుకు ఉండడం? మీరు ఇప్పుడే వేరే సంబంధం చూసుకోండి. మేము మీ సంబంధం వదులు కుంటున్నాము" అని రమణి తో సీరియస్ గా చెప్పింది. అటువైపు నుండి రాగిణి కంగారు పడి పోయింది. "అదికాదండీ రాహుల్ ను అడిగి చెపుదామని ..." ఆవిడమాట పూర్తికాకముందే "ఇంతకు ముందు రాహుల్ ను అడిగే కదా చెప్పారు అయిదు గంటలకి రమ్మని? సారీ." అని ఫోన్ పెట్టేసింది సమంత. సారికకు కూడ వాళ్ళ ధోరణి నచ్చలేదు. "మంచి పని చేసావు మమ్మీ" అంది. ఒక వైపు వాళ్ళుచేసిన పనికిచాలా బాధ అనిపించినా.

సాగర్ కు ఫోన్ చేసింది. సాగర్ చాలా ఆశ్చర్య పోయాడు. అంతలోనే తేరుకొని "పోనీలే వాళ్ళకు వేరే ఎక్కువ కట్నం ఇచ్చే వాళ్ళు దొరికివుంటారు. చాలా మంచిపని చేసావు. ఇలాంటి సంబంధం తప్పి పోవడమే మంచిది" అని సమంతను ఓదార్చాడు. సారిక తో ఇటువంటి సంబంధం అయివుంటే తరువాత చాల బాధ పడవలసివచ్చేది అని చెప్పి ఓదార్చాడు.

సాగర్ సిస్టర్ శాంతి మాత్రం" చాలా మంచిగా వాళ్ళకు బుద్ధి చెప్పావు వదినా" అంది. సమంత అక్క రాగిణి మాత్రం "నీకు

మరీ తొందర ఎక్కువే. మరిదిగారు కాబట్టి సరి పోయింది. అదే మీ బావగారయితే నా పని ఐపోయేది. సాయంత్రం దాక వెయిట్ చేస్తే ఏమిటటా? మేము వచ్చినా నీతో కాసేపు మాట్లాడి వెళ్ళేవాళ్ళం కదా?" అంది.

తరువాత మధ్యవర్తి ద్వారా తెలిసింది ఏమిటంటే "వాళ్లకు ఎవరో నలభై లక్షలు ఇస్తామని వచ్చారట. వీళ్ళ ఆడ వాళ్ళకు ఆశ పుట్టింది. ఆ సంబంధం సంగతి తెల్చుకున్నాక సాగర్ వాళ్లకు చెబుదామని ప్లాన్ వేసుకున్నారట. ఇంట్లో మగ వాళ్ళు, ముఖ్యంగా పెళ్ళికొడుకు అవతలి సంబంధం అసలు ఇష్టపడలేదు. తీరా అవతలి పెద్దమనిషే ఒక లక్ష మాత్రమే కాష్ ఇచ్చి మిగతాది అంతా పెళ్ళికూతురు పేరిట స్థిరాస్థి పెడతాన న్నాడట. ఆ సంబంధం పుసికిపోయింది. సాగర్ వాళ్ళ సంబంధం చెడిపోవడం తో చాలా బాధపడ్డారని తెలిసింది. తొందరలోనే సారిక కు మంచి సంబంధం రావడం, పెళ్లి చేసుకుని యు.ఎస్. వెళ్ళిపోవడం జరిగిపోయింది. రాహుల్ కు అప్పటికి మరో పెళ్లి సంబంధం కుదరకున్నా తరువాత వారికి తగిన సంబంధం వాళ్లకు దొరికే వుంటుంది.

మగ పెళ్లి వాళ్లము కాబట్టి అమ్మాయి వాళ్ళు అణగి-మణిగిఉండాలి, అన్నిటిలో మేము చెప్పినట్లే జరుగాలి అని ఇబ్బంది పెట్టటము మంచిది కాదు. అలా బాధ పెడితే అమ్మాయి పెళ్లి అయ్యాక అత్త గారింట్లో ఎలా ఆనందంగా ఉండగలదు? అమ్మాయి వాళ్లకు అభిమానం, వ్యక్తిత్వం వగైరా వగైరా ఉంటాయని మరచి పోకూడదు. '"ఈ ఇంటికి ఆ ఇల్లు ఎంత దూరమో ఆ ఇంటికి ఈ ఇల్లు అంతే దూరం" అని మరచిపోరాదు'





తెలుగు కళా సమితి
టెన్నిస్ ఆటల పోటీలు







... YOUR JEWELER FOR EXQUISITE DESIGNS ...
... HALLMARK JEWELLERY ...
... BEST IN QUALITY AND PRICES ...
... EXCELLENT CUSTOMER SERVICE ...
... WE BUY AND EXCHANGE OLD GOLD ...
... WE BUY AND SELL 24K GOLD AND SILVER BARS / COINS ...
Swarna Jewels
Quality, our Tradition
2101 STREET ROAD BENSALEM PA 19020
WWW.SWARNAJEWELS.NET
PH: (215)-633-0708
TIMINGS:
11:30 AM – 7:30 PM
TUESDAY CLOSED
For more details, contact store.

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Vamsi Koppuravuri**
**1 Newburgh Drive, Edison, NJ - 08820**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

****************************************************************************************


# *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.

Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time